RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com

ప్రతి అక్షరం ప్రజాహితం

నేటి ఆంధ్రప్రగతి

తెలుగు దినపత్రిక

సంపుటి - 02 సంచిక -97 పేజీలు - 08 వెల - 04/- మంగళవారం 21 జనవరి 2025

# ఏపీలో ఐపీఎస్ ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు, బదిలీలు




**అమరావతి జనవరి 20ఆంధ్ర ప్రగతి:**
ఏపీలో భారీ ఎత్తున ఐఏఎస్ అధికారులకు పోస్టింగులు, బదిలీలు జరిగాయి. 25 మంది ఐఏఎస్ అధికారులకు స్థానచలనం కలిగింది.. సీఆర్డీఏ కమిషనర్ గా కన్నబాబును నియమించారు. ముఖ్యమంత్రి ఎక్స్ అఫిషియో ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగా సాయిప్రసాద్ ను నియమించారు. ఆయనకు జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిగానూ అదనపు బాధ్యతలు అప్పగించారు. ఏపీలో భారీ సంఖ్యలో ఐపీఎస్ అధికారులకు స్థాన చలనం కలిగింది. రాష్ట్రంలో ఒకేసారి 27 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేశారు. వీరిలో కొందరిని ప్రస్తుతం వారు ఉన్న పోస్టులోనే తిరిగి కొనసాగిస్తున్నట్టు ప్రభుత్వం పేర్కొంది. ఈ మేరకు సీఎస్ పరిపాలనా ఉత్తర్వులు జారీ చేశారు. మిగతాది 2లో...

# జన్మభూమి కోసం పాటుపడండి

## జ్యూరిచ్ పారిశ్రామికవేత్తల సదస్సులో చంద్రబాబు

కర్మభూమిని, జన్మభూమిని మరవ వద్దని ఎపి సిఎం చంద్రబాబు ప్రవాసాంధ్రులను కోరారు. తెలుగుజాతి అభివృద్ధికి పాటుపడాలని అన్నారు. ఉన్నచోట ఉంటూనే అక్కడి దేశ అభివృద్ధితో పాటు, కన్నభూమి అభివృద్ధికి కూడా తోడ్పడాలని అన్నారు. ఏ దేశమైనా యువత వల్లే అభివృద్ధి చెందుతుందని చంద్రబాబు అన్నారు. అందుకే రాజకీయాల్లోకి వచ్చేలా యువతను ప్రోత్సహించి నట్లు చెప్పారు. రాష్టానికి పెట్టుబడులు సాధించడమే లక్ష్యంగా ప్రపంచ ఆర్థిక సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన ఆయన జ్యూరిచ్‌లో అక్కడి పారిశ్రామికవేత్తలతో భేటీ అయ్యారు.

- ఐటి కోసం ఆనాడు పడ్డ కష్టానికి ఫలితం దక్కింది
- సత్య నాదెళ్ల లాంటి వారు మైక్రోసాఫ్ట్ సిఇవో కాగలిగారు
- కన్నవూరు కోసం పాటుపడేలా ముందుకు రండి
- మరో జన్మంటూ ఉంటే తెలుగువాడిగా పుడతా




# రాహుల్‌గాంధీకి ఊరట

## క్రిమినల్ కేసు విచారణను నిలిపివేసిన సుప్రీంకోర్టు




**న్యూఢిల్లీజనవరి 20ఆంధ్ర ప్రగతి:** :కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి భారీ ఊరట లభించింది. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్‌షా, బీజేపీపై చేసిన వ్యాఖ్యలకు గానూ దాఖలైన పరువు నష్టం కేసులో ఆయనపై క్రిమినల్ విచారణను సుప్రీంకోర్టు నిలిపివేసింది. మిగతాది 2లో...

# గ్రామ పంచాయతీ క్లస్టర్ వ్యవస్థకు కొత్త రూపు



- ఆదాయ ప్రాతిపదికతతోపాటు జనాభా ప్రాతిపదికనను జోడించి కొత్త గ్రేడ్లు
- గ్రేడ్లు ఆధారంగా సిబ్బంది కేటాయింపు
- గ్రామ పంచాయతీ, సచివాలయ సిబ్బందితో సమన్వయం
- అధ్యయనం చేసి సిఫార్సులు చేసేందుకు కమిటీ
- ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ పవన్ కల్యాణ్

**అమరావతి జనవరి 20ఆంధ్ర ప్రగతి:**
గ్రామీణ ప్రజలకు నిరంతరాయంగా పంచాయతీ సేవలు అందేలా చూడాలని, దీనికోసం సిబ్బంది లేమి సమస్యను అధిగమించాలని ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారు పంచాయతీరాజ్ అధికారులకు స్పష్టం చేశారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలోని గ్రామ పంచాయతీల క్లస్టర్ విధానంలో మార్పులు చేపట్టి, కొత్త మార్గదర్శకాలను రూపొందించాలని ఆదేశించారు. గతంలో పంచాయతీల ఆదాయాన్ని ప్రాతిపదికగా తీసుకొని మాత్రమే చేపట్టిన క్లస్టర్ గ్రేడ్ల విభజన విధానానికి, నూతనంగా జనాభాను కూడా ప్రాతిపదికగా తీసుకొని పంచాయతీల క్లస్టర్ గ్రేడ్లు విభజించాలని సూచించారు. మిగతాది 2లో...



# ఎవరూ మాట్లాడవద్దు

## నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం ఇవ్వాలంటూ డిమాండ్లు... టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు

## బహిరంగ ప్రకటనలు చేయవద్దని ఆదేశం

**జనవరి 20ఆంధ్ర ప్రగతి:**
ఏపీ మంత్రి నారా లోకేశ్ కు డిప్యూటీ సీఎం పదవి ఇవ్వాలంటూ డిమాండ్లు పెరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సీరియస్ అయిన టీడీపీ హైకమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది. అత్యుత్సాహం వద్దని, ఈ అంశంపై ఎవరూ మాట్లాడొద్దని పార్టీ నేతలను ఆదేశించింది. మీడియా ముందు ఎవరూ బహిరంగ ప్రకటనలు చేయవద్దని స్పష్టం చేసింది. ఏ అంశమైనా కూటమి నేతలు కూర్చొని మాట్లాడుకుని, నిర్ణయం తీసుకుంటారని తెలిపింది. వ్యక్తిగత అభిప్రాయాలను బయటకు వెల్లడించవద్దని పేర్కొంది. నారా లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయాలనే డిమాండ్ల నేపథ్యంలో జనసేన వర్గీయుల నుంచి కౌంటర్ అటాక్ మొదలయింది. “లోకేశ్ ను డిప్యూటీ సీఎం చేయండి... అందులో తప్పేమీ లేదు... పవన్ కల్యాణ్ ను సీఎం చేయండి” అంటూ కామెంట్లు పెడుతున్నారు. ఈ నేపథ్యంలో టీడీపీ అధిష్ఠానం సీరియస్ అయింది. అత్యుత్సాహం వద్దంటూ టీడీపీ నేతలకు సూచించింది.

# అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణం

## ప్రమాణం చేయించిన సుప్రీం ప్రధాన న్యాయమూర్తి

## తొలుత ప్రమాణం చేసిన ఉపాధ్యక్షుడు జెడి వాన్స్

## హాజరైన విదేశాంగ మంత్రి జైశంకర్...ముఖేశ్ అంబానీ



**వాషింగ్టన్,జనవరి 20ఆంధ్ర ప్రగతి:** అమెరికా నూతన అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. వాషింగ్టన్‌లోని క్యాపిటల్ హిల్ రోటుండాలో అట్టహాసంగా జరిగిన ఈ కార్యక్రమానికి ప్రపంచ దేశాలకు చెందిన పలువురు అగ్రనేతలు, పారిశ్రామిక, టెక్ దిగ్గజాలు, అతిరథ మహారథులు హాజరయ్యారు. వీరందరి సమక్షంలో అగ్రరాజ్యం 47వ అధ్యక్షుడిగా ట్రంప్ ప్రమాణస్వీకారం చేశారు. గతేడాది నవంబర్‌లో జరిగిన ఎన్నికల్లో విజయం సాధించిన 78 ఏళ్ల ట్రంప్ చేత అమెరికా సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ జాన్ రాబర్ట్స్ ప్రమాణం చేయించారు. 1861లో అబ్రహాం లింకన్ ప్రమాణ స్వీకారం చేయడానికి ఉపయోగించిన బైబిల్, తన బైబిల్‌ను చేతిలో పట్టుకొని ట్రంప్ బాధ్యతలు స్వీకరించారు. ట్రంప్ కంటే ముందు ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ప్రమాణ స్వీకారం చేశారు. మిగతాది 2లో...

# ఏపీలో వరల్డ్ క్లాస్ పీజీఏ గోల్ఫ్ సిటీ...

- జ్యూరిచ్ లో మంత్రి లోకేశ్ ను కలిసినద స్టోన్ క్రాఫ్ట్ ప్రతినిధులు
- వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సులో పాల్గొనేందుకు దావోస్ వెళ్లిన లోకేశ్
- జ్యూరిచ్ లో స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ తో కీలక సమావేశం
- అమరావతి ప్రపంచస్థాయి రాజధానిగా ఎదుగుతోందన్న లోకేశ్




**జ్యూరిచ్,జనవరి 20ఆంధ్ర ప్రగతి:**:ఆంధ్రప్రదేశ్ లో ప్రొఫెషనల్ గోల్ఫర్స్ అసోసియేషన్ ఆఫ్ అమెరికా ప్రామాణిక గోల్ఫ్ సిటీ ఏర్పాటుకు గల అవకాశాలను పరిశీలించాల్సిందిగా రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేశ్... స్టోన్ క్రాఫ్ట్ గ్రూప్ ప్రతినిధులను కోరారు. వరల్డ్ ఎకనామిక్ ఫోరం సదస్సుకు హాజరయ్యేందుకు జ్యూరిచ్ వెళ్లిన మంత్రి లోకేశ్ తో స్టోన్ క్రాఫ్ట్ గ్రూపు స్ట్రాటజిక్ గ్లోబల్ అడ్వయిజర్ ఫణి శ్రీపాద, సంస్థ ప్రతినిధులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఫణి శ్రీపాద మాట్లాడుతూ... ప్రతిపాదిత ప్రపంచ స్థాయి గోల్ఫ్ సిటీ ఏపీలో ఏర్పాటైతే రాష్ట్రంలో పర్యాటకంతోపాటు ఆర్థికాభివృద్ధి చెందడమేగాక ప్రపంచ క్రీడా గమ్యస్థానంగా ఏపీ మారుతుందని అన్నారు. ప్రధాన నగరాల్లో ప్రణాళికాబద్ధమైన %ా+ూ% బ్రాండెడ్ గోల్ఫ్ కోర్సులను ప్రారంభించేందుకు భారతీయ కంపెనీలతో తాము భాగస్వామ్యం కలిగి ఉన్నట్లు చెప్పారు. మిగతాది 2లో...

# జగన్ బెయిల్ రద్దు కేసులో కీలక పరిణామం

## ధర్మాసనాన్ని మార్చిన సుప్రీం కోర్టు

## - విచారణ 27వ తేదీకి వాయిదా

**న్యూఢిల్లీజనవరి 20ఆంధ్ర ప్రగతి:**
జగన్ బెయిల్ రద్దుకు సంబంధించి ఏపీ డిప్యూటీ స్పీకర్ రఘురామరాజు దాఖలు చేసిన పిటిషన్ పై సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. జగన్ కేసులను విచారిస్తున్న ధర్మాసనాన్ని సుప్రీంకోర్టు రిజిస్ట్రీ మరోసారి మార్చింది. ప్రస్తుతం జస్టిస్ అభయ్ ఎస్ ఓకా, జస్టిస్ పంకజ్ మిత్తల్ ధర్మాసనం ఈ కేసులను విచారణ జరుపుతుంది. సుప్రీంకోర్టు నిర్ణయంతో జస్టిస్ బి.వి. నాగరత్న, జస్టిస్ సతీశ్ చంద్రశర్మ ధర్మాసనానికి జగన్ కేసుల ట్రయల్ విచారణను మారింది మిగతాది 2లో...



ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
మంగళవారం 21 జనవరి 2025

# ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టండి..!

**-పిజిఆర్ఎస్ కు 152 దరఖాస్తులు. -దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలి. -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**

**ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20:** ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి పెట్టి నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో జిల్లా నలుమూలాల నుంచి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రామునాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి అధికారి తన లాగిన్ లో ఉన్న అర్జీలను అదే రోజు చూసి యాక్సెప్ట్ చేయడం లేదా సంబంధిత శాఖకు ఫార్వర్డ్ చేయాలన్నారు. ఇంకా 183 దరఖాస్తులును వ్యూ చేయలేదని చూడ్డానికి ఇబ్బంది ఏంటని కలెక్టర్ ప్రశ్నించారు. డివిజన్, మండలం, మున్సిపాలిటీలలో జరుగుతున్న ప్రజా సమస్యల పరిష్కార అర్జీలను ఆన్లైన్లో నమోదు చేయడంతో పాటు మినిట్స్ కాపీలను జిల్లా కేంద్రంలోని



పిజిఆర్ఎస్ నోడల్ అధికారికి పంపాలని కలెక్టర్ ఆదేశించారు. నియోజకవర్గాల్లోని ఎమ్మెల్యేలు స్వీకరించిన అర్జీలను కూడా పిజిఆర్ఎస్ లాగిన్ లో తప్పనిసరిగా నమోదు చేసే బాధ్యత సంబంధిత తాసిల్దార్లు తీసుకోవాలన్నారు.

పాణ్యం, డోన్, శ్రీశైలం నియోజకవర్గాలలో ఎమ్మెల్యేలు స్వీకరించిన దరఖాస్తులు నమోదవుతున్నాయని సంబంధిత నియోజకవర్గ తాసిల్దారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అభివృద్ధి సూచికల్లోని ఏ పారామీటర్ లో ప్రగతి సాధించకపోయినా సంబంధిత అధికారులపై చర్యలు తప్పవన్నారు. జిల్లాను టాప్ టెన్ లో




పెట్టేందుకు ప్రయత్నించాలని కలెక్టర్ సూచించారు. ఇకనుండి కార్యాలయపు దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే రావాలని లేనిపక్షంలో సంబంధిత అధికారులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈ మేరకు జిల్లా అధికారులందరూ దస్త్రాలన్నీ ఈ ఆఫీస్ ద్వారానే పంపాలని లేనిపక్షంలో ఏ దస్త్రాన్ని స్వీకరించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ రీసర్వే గ్రామసభలు, రెవెన్యూ సదస్సుల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పిజిఆర్ఎస్ పోర్టల్ లో నమోదు నమోదు చేయడంతో పాటు తక్షణమే పూర్తి చేయాలన్నారు. నంద్యాల, పాణ్యంలలో అధిక దరఖాస్తులు ఉన్నాయని ప్రత్యేక శ్రద్ధతో, నాణ్యతతో పరిష్కరించాలని ఆదేశించారు.

పిజిఆర్ఎస్ ద్వారా స్వీకరించిన కొన్ని సమస్యలు. 1) మిడుతూరు మండలం అలగనూరు గ్రామానికి చెందిన రైతు బోయ వెంకటసుబ్బయ్య తనకు గ్రామ పొలిమేరలో సర్వే నంబర్ 143, 142 లో 4.08 సెంట్ల పొలం ఉన్నదని నీరు పారించుకునేందుకు ఎస్సార్బిసి కెనాల్ ద్వారా విద్యుత్ కనెక్షన్ ఇస్తే తనతో పాటు మరి కొంత మంది రైతులను ఆదుకున్న వారవుతారని కోరుతూ దరఖాస్తు సమర్పించుకున్నారు. 2) ఆళ్లగడ్డ మండలం సద్దాం కాలనీలో నివాసం ఉంటున్న లక్ష్మీదేవి తన భర్త అనారోగ్య కారణంగా మరణించారని గత నాలుగు సంవత్సరాల నుండి బీమా ఆర్థిక సహాయం పెండింగ్ లో ఉందని చెల్లించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. 3) పగిడ్యాల మండల క్రీడా కేంద్రంలో పనిచేస్తున్న వాచ్మెన్, స్వీపర్ లకు 2023 డిసెంబర్ నుండి వేతనాలు రావడం లేదని వేతనాలు ఇప్పించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కు దరఖాస్తు సమర్పించుకున్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో 152 మంది అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టర్ కు అర్జీలు సమర్పించారు. ఈ సమస్యలన్నీ వితిన్ ఎస్ఎల్ఏ లోగా పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# బాల్యవివాహాల నిషేధిత చట్టాన్ని పగడ్బందీగా అమలు చేయండి

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతినంద్యాల, జనవరి 20:** బాల్యవివాహాల నిరోధానికి గ్రామ, మండల స్థాయిలో బాల్యవివాహాల నిషేధిత పర్యవేక్షణ కమిటీలు ఏర్పాటై ప్రజల్లో బాల్యవివాహాల నిరోధంపై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా బాల్యవివాహాల నిరోధక చట్ట అమలుపై క్షేత్రస్థాయి అధికారులతో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ బాల్యవివాహాల నిరోధక చట్టం లోని ప్రభుత్వ జీఓ లోని 31, 39 లో ఉన్న అంశాలను క్షుణ్ణంగా చదివి బాల్యవివాహాల నిరోధకానికి పకడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామం, మండల స్థాయిలో బాలల పరిరక్షణ కమిటీలు ఏర్పాటు చేసుకోవాల్సిన చర్యలపై వివరించాలన్నారు. ఇందుకోసం ఆర్డీవోలు, ఎంపీడీవోలు సమావేశాలు నిర్వహించి గ్రామ మండల స్థాయి కమిటీలు చురుకుగా వ్యవహరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల నిషేధిత చట్టాన్ని అతిక్రమిస్తే రెండు సంవత్సరాల జైలు శిక్షతోపాటు లక్ష రూపాయలు జరిమానా విధించే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన తీసుకురావాలన్నారు. జిల్లాలో ఇంత పెద్ద ప్రభుత్వ యంత్రాంగం వుండి 58 బాల్య వివాహాలను ఆపలేకపోయామన్నారు. బాల్యవివాహాలు ఆపడంతోపాటు ఇరు వర్గాల తల్లిదండ్రులను కౌన్సిలింగ్ ఇవ్వాలన్నారు. సచివాలయ మహిళా పోలీస్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశా వర్కర్లు, గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, స్వయం సంఘ బృందాలు, పాఠశాలలు, కళాశాలలు సిబ్బంది చురుకుగా పనిచేసి బాల్య వివాహాలను అరికట్టాలన్నారు. జనన, మరణ, వివాహ ధ్రువీకరణ పత్రాల కోసం కాళ్లు అరిగేలా తిరగకుండా సంబంధిత ఇళ్లకు వెళ్లి నిర్ణీత గడువులోగా ఇచ్చే సంప్రదాయానికి శ్రీకారం చుట్టాలని కలెక్టర్ ఆదేశించారు. క్షేత్రస్థాయి అధికారులు బాధ్యత తీసుకొని బాల్యవివాహాలను సమూలంగా అరికట్టేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. బాల్యవివాహాల కేసులను రిజిస్టర్ చేసి పోలీస్ స్టేషన్లో ఎఫ్ఐఆర్ నమోదు చేసి శిక్ష అమలుపరిస్తే ప్రజల్లో అవగాహన వస్తుందన్నారు.

బాల్యవివాహాల నిరోధిక చట్టానికి పోలీస్ యంత్రాంగం నుండి పూర్తి సహకారం అందిస్తామని అడిషనల్ ఎస్పీ యుగంధర్ బాబు కలెక్టర్ కు వివరించారు. గ్రామస్థాయిలో ఈ చట్టంపై పూర్తి అవగాహన తీసుకొస్తే బాల్యవివాహాలు నియంత్రణ వ్యవస్థకు అడ్డుకట్ట వేయవచ్చున్నారు.

# అసంఘటిత కార్మికులు ఈ- శ్రామ్ పోర్టల్ రిజిస్ట్రేషన్ చేసుకోండి.

**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:** అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత కల్పించేందుకు ఈ- శ్రామ్ పోర్టల్ ను ప్రభుత్వం ప్రవేశపెట్టిందని అసంఘటిత కార్మికులందరూ నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. భవన కార్మికులు, వలస కార్మికులు, ఇండ్లలో పనిచేసేవారు, వ్యవసాయ కూలీలు, వీధి వ్యాపారస్తులు, ఆశా వర్కర్లు, అంగన్వాడీ వర్కర్లు, మత్స్య కార్మికులు, ఉపాధి వేతనదారులు, లఘు వ్యాపారస్తులు తదితర కార్మికులందరూ ఈ- శ్రామ్ పోర్టల్ లో నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రమాదవశాత్తు ఏదైనా సంఘటనలు జరిగితే ఒక్కొక్క వ్యక్తికి రెండు లక్షల రూపాయల పరిహారం ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. జిల్లాలో ఇప్పటివరకు ఎనిమిది మంది కార్మికులకు 16 లక్షల రూపాయలను చెల్లించడం జరిగిందన్నారు. ఇంకా 5,20,274 మంది రిజిస్టర్ చేసుకోవాల్సి ఉందని ఇందుకు సంబంధిత అధికారులందరూ ప్రత్యేక దృష్టి సాధించి సంఘటిత కార్మికులను నమోదు చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# ఎంఎస్ఎంఇ యూనిట్ల సర్వే పూర్తి చేయండి.

**-వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి.**
**-జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 20: జిల్లాలో సూక్ష్మ, చిన్న మధ్య తరహా పరిశ్రమల సంబంధించి పెండింగ్లో ఉన్న సర్వేను ఈ నెల 31వ తేదీలోగా సచివాలయ ఎనర్జీ అసిస్టెంట్లతో పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఎంపీడీవోలను ఆదేశించారు. జిల్లాలో ఇంకా 65 వేల యూనిట్ల సర్వే పెండింగ్ ఉందని సచివాలయ సర్వే వేగవంతం చేసి పూర్తి చేయాలన్నారు. మండలాల వారీగా కమర్షియల్ విద్యుత్ యూనిట్లకు సంబంధించిన డేటాను పంపామని గ్రామ/వార్డు సచివాలయాల వారీగా విభజించి సర్వేలను పూర్తి చేయాలని ఎంపీడీఓ, తాసిల్దార్లను కలెక్టర్ ఆదేశించారు. వయోజనులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దండి. 15 నుండి 50 సంవత్సరాలలోపు నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని స్వయం సహాయక బృందాల సభ్యులను కలెక్టర్ ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉల్లాస్ కార్యక్రమం కింద నిర్వహిస్తున్న వయోజన విద్యా కేంద్రాలు ఈనెల 23 నుండి ప్రారంభమవుతాయన్నారు. ప్రతి 10 మంది నిరక్షరాసులైన వయోజలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు ఒక వాలంటరీ టీచర్ ఉంటారని.... సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు నిర్వహించే ఈ కేంద్రాలను జిల్లా అధికారులు సందర్శించి ప్రోత్సహించాలన్నారు. మార్చి 31వ తేదీలోగా 26,000 మంది నిరక్షరాస్యులకు తెలుగులో సంతకం పెట్టడమే కాకుండా అక్షరాలను గుర్తుపట్టేలా నేర్పించాలన్నారు. మార్చి 31 తర్వాత నిర్వహించే ఓపెన్ స్కూల్ పరీక్షల్లో ఉత్తీర్ణులయ్యేలా శిక్షణనివ్వాలన్నారు.

# దివ్యాంగుల దీర్ఘకాలిక జబ్బులకు మందుల పంపిణీ.

**-దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు సహకరిస్తాం: వైద్యులు భార్గవర్ధన్ రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు.**

**-దివ్యాంగుల సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తాం :డాక్టర్ రవి కృష్ణ.**





ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 20: నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో,సంఘం కార్యాలయంలో ఆదివారం ఉదయం జరిగిన కార్యక్రమంలో ఇరవై మంది దివ్యాంగులకు నెలవారి అవసరమైన 15 వేల రూపాయల విలువచేసే మందులను నంద్యాల ఐఎంఏ వైద్యుల సహకారంతో పంపిణీ చేశారు. దివ్యాంగుల సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు, ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు భార్గవర్ధన రెడ్డి, తారకేశ్వర రెడ్డి, పెసల అశోక్, పాండురంగారావు అతిథులుగా పాల్గొని దివ్యాంగులకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ దివ్యాంగులకు దీర్ఘకాలిక జబ్బులకు ప్రతినెల అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తామని, భవిష్యత్తులో ఈ కార్యక్రమం నిరంతరంగా కొనసాగిస్తామన్నారు. వైద్యులు మాట్లాడుతూ దివ్యాంగుల సేవా కార్యక్రమాలకు తమ సహకారం కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైద్యులను నంద్యాల దివ్యాంగుల సంక్షేమ సంఘం శాలువా, జ్ఞాపికల తో సత్కరించి అభినందించింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ సంఘం కార్యక్రమాల సమన్వయకర్త ఎం.పీ.వి.రమణయ్య, కార్యాలయ కార్యదర్శి మధు, దివ్యాంగులు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## జాతీయ బాలిక దినోత్సవ వక్తృత్వ పోటీలు.

**-ఐఎంఏ నంద్యాల మిషన్ పింక్ హెల్త్ ఆధ్వర్యంలో.**
**-ఈనెల 24వ తేదీ రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో.**
**-7,8,9,10 తరగతుల బాలికలు పాల్గొనవచ్చు.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20: ఈనెల 24వ తేదీ జాతీయ బాలికా దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల ఐఎంఏ మిషన్ పింక్ హెల్త్ విభాగం, మహిళ వైద్యుల విభాగం ఆధ్వర్యంలో 24వ తేదీ శుక్రవారం ఉదయం 10:00 నుండి రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియంలో ఏడు, ఎనిమిది,తొమ్మిది,పది తరగతులలో చదివే బాలికల కోసం వక్తృత పోటీలను నిర్వహించడం జరుగుతుంది. సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వాటిని ఎలా తొలగించాలి. బాలికల విద్య, వారి హక్కులు కాపాడాల్సిన ఆవశ్యకతపై అవగాహన పెంచే దిశగా ఈ పోటీలు జరుగుతాయి.తెలుగు, ఆంగ్ల భాషలలో వేరువేరుగా ఈ పోటీలు ఉంటాయి. ఒక విద్యార్థి ఒక భాషలో మాత్రమే పాల్గొనవలసి ఉంటుంది. రెండు భాషలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు రెండు ప్రోత్సాహక బహుమతులను అందజేయడం జరుగుతుంది. పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్రశంసా పత్రం అందజేయబడుతుంది.

వక్తృత్వపు పోటీ అంశం: ఆంగ్లంలో “డిగ్నిటీ ఆఫ్ గర్ల్స్” తెలుగులో “బాలికల గౌరవం”.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



## నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని కౌన్సెలింగ్.

### -చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండండి.



ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 20: నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు జిల్లాలో నేరనియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసు అధికారులు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సెలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

## పోలీసు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి 120 ఫిర్యాదులు.

### -విచారణ జరిపి చట్ట పరిదిలో న్యాయం చేస్తాం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల క్రైమ్ జనవరి 20:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ఎన్. యుగంధర్ బాబు నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెసల్ సిస్టం) కార్యక్రమంలో పాల్గొని ఫిర్యాదిదారుల నుంచి 120 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా ప్రజల ఇచ్చిన ఫిర్యాదులపై పూర్తిస్థాయి విచారణ జరిపి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. చట్ట పరిధిలో చట్టపరంగా ఉన్న సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపాలని,ఫిర్యాదులను మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, అన్నదమ్ముల ఆస్తి తగాదాలు మొదలగునవి ఉన్నాయి.

## మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన ముద్దం నాగ నవీన్.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 20: నంద్యాలపట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను మర్యాదపూర్వకంగా కలిసిన నంద్యాల జిల్లా ఎస్సీ , ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ముద్దం నాగ నవీన్ ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ మంత్రి ఫరూక్ సహాయ సహకారాలు వల్ల ఈ పోస్ట్ నాకు రావడం జరిగిందని వారి ఆదరాభిమానాలు నాపై ఎల్లవేళలా ఇలాగే ఉండాలని వారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేయడం జరిగిందన్నారు.

## సావిత్రి భాయి పూలే జాతీయ అవార్డు అందుకున్న గురురాజా పాఠశాల కోఆర్డినేటర్ షేక్ బేగం.




ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 20: నంద్యాల పట్టణం చెందిన శ్రీ గురురాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాల కోఆర్డినేటర్ షేక్ బేగంకు జాతీయస్థాయి ప్రతిభ అవార్డును దక్కించుకున్నారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ (ఎస్.పి.ఎల్.టి.ఓ) సంస్థ సావిత్రి భాయి పూలే జాతీయ అవార్డుకు షేక్ బేగంను ఎంపిక చేశారు. విజయవాడలోని సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు డాక్టర్ పి. నాగయ్య ఆధ్వర్యంలో జాతీయ ప్రతిభ అవార్డును ఆమెకు గుంటూరులోని ఏసి కాలేజ్ అసెంబ్లీ హాల్ లో అందించారు. అవార్డు పంపిణీ కార్యక్రమంలో సభ అధ్యక్షులుగా గుంటూరు - కృష్ణా ఎమ్మెల్సీ కె.ఎస్. లక్ష్మణరావు, ముఖ్య అతిధులుగా ఏఎన్ యు ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ వి. కన్న మాస్టార్, అప్పుస్మా రాష్ట్ర కోశాధికారి శ్రీ. కాటూరి వెంకటేశ్వరరావు, ఏపీఎస్పీఎస్సీ రాష్ట్ర కౌన్సిల్ కో-చైర్మన్ శ్రీ. మేకల రవీంద్రబాబు హాజరయ్యారు. ప్రత్యేక అతిథులుగా గుంటూరు ఎ.సి. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. మోజెస్, గుంటూరు ఎ.సి. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి. పి. రాణి శ్రీ అమృత వర్షిణి పాల్గొన్నారు. సభలో పలువురు వక్తలు మాట్లాడుతూ 16 సంవత్సరాలుగా విద్యార్థులకు ఉత్తమ బోధన అందించారని తెలిపారు. గత 10 ఏళ్లుగా శ్రీ గురు రాజా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో కోఆర్డినేటర్ గా విధులు నిర్వహిస్తూ ఉత్తమ విద్యార్థులను తయారు చేయడమే లక్ష్యంగా పెట్టుకొని ఉత్తమ బోధన అందించారని అన్నారు. పూలే జాతీయ అవార్డు అందుకున్న షేక్ బేగంను పాఠశాల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డితో పాటు గురురాజా ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అభినందించారు.

## మహానందిలో స్వామివారికి పల్లికి సేవ.



ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 20: మహా నంది క్షేత్రంలో సోమవారం రాత్రి పల్లకీ ఉత్సవాన్ని ఆలయ వేదపండితులు వైభ వంగా నిర్వహించారు. ఈసందర్భంగా కల్యాణ మంటపంలో వేద పండితుల ఆధ్వర్యంలో అర్చకులు స్వామి, అమ్మవార్ల ఉత్సవమూర్తుల విగ్రహాలకు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం భక్తుల శివనామస్మరణ మధ్య ఆలయ ప్రాంగ ణంలో పల్లకీ సేవ నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థానం అధికారులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వివిధ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రోన్ కెమెరాలతో నిఘా

### -చట్ట వ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు డ్రోన్ కెమెరాలతో నిఘా.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 20:** నంద్యాల జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాలమేరకు ఆత్మకూరు డిఎస్పి రామంజి నాయక్ మరియు నందికొట్కూరు రూరల్ ఇన్స్పెక్టర్ సుబ్రహ్మణ్యం సూచనలతో బ్రాహ్మణకొట్కూరు గ్రామ శివారులలో నేరాల నియంత్రణకు పోలీసు యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపట్టింది. శివారు ప్రాంతాల్లో చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించడం, వంటి వాటికి అడ్డుకట్ట వేసేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగించడం జరిగింది. ఇప్పటికే డ్రోన్ కెమెరాలను ఉపయోగించి శివారు ప్రాంతాల్లో పేకాట



ఆడుతున్న, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేయడం జరిగింది. ఘటనా స్థలాలకు వెళ్లకుండా ఉన్నచోటు నుంచే



నేరాలను పసిగట్టడం జరుగుచున్నది.అలాగే బ్రాహ్మణకొట్కూరు బస్టాండ్ నందు మీటింగ్ కండక్ట్ చేసి, ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాల పైన మరియు రహదారి భద్రతపై అవగాహన కల్పించడం జరిగినది.

## గిరిజన ఆదివాసి సమ్మేళన సభ విజయవంతం..!

### -గిరిజనులు వ్యాపార రంగంలోకి రావాలి. -వారి ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ వెంకయ్యనాయుడు.



**-సంస్కృతి సాంప్రదాయాలకు మారుపేరు గిరిజనులు.**

**-ప్రకృతిని ప్రేమించే వ్యక్తులు గిరిజనులు.**

**-చదువుతోనే గిరిజనుల పురోగతి.**

**విజయవాడలో 'గిరిజన - ఆదివాసీ' సమ్మేళనం సభలో భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ప్రసంగం**

ఆంధ్ర ప్రగతి విజయవాడ జనవరి 20: గిరిజనులు, ఆదివాసీల ఉత్పత్తులకు మార్కెట్లో డిమాండ్ ఉందని, వారు ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని వ్యాపార రంగంలో రాణించాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనా యుడు పేర్కొన్నారు. ఆదివారం విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో



గిరిజన ప్రజా సమాఖ్య, గిరిజన విద్యార్థి సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షుడు మల్లికార్జున నాయక్ రాష్ట్ర అధ్యక్షుడు రాజు నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'గిరిజన ఆదివాసీ' సమ్మేళనానికి సభాధ్యక్షుడిగా ఎస్టీ కమిషన్ సభ్యులు శంకర్ నాయక్ నిర్వహణలో ముఖ్య అతిథిగా భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు విచ్చేశారు. సమ్మేళ నంలో ఆయన మాట్లాడుతూ దేశంలో ఆదివాసులు తమదైన ప్రత్యేక హస్తకళా నైపుణ్యాన్ని కలిగి ఉన్నారని, అందుకే వారి సహజసిద్ధ నైపుణ్యాలను ప్రోత్సహిం చడం, వారి ఉత్పత్తులను ప్రచారం చేయడం, వారి ఆదాయ వనరులను మెరు గుపరచడం ఎంతో ముఖ్యమని చెప్పారు. గిరిజనుల వివిధ ఉత్పత్తులు, హస్తక ళల సహజసిద్ధ నైపుణ్యాలకు వ్యాపార విలువలను జోడించుకోవాలని సూచిం చారు. ఈ-కామర్స్, డిజిటల్ వ్యాపార మార్గాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. ఆదివాసీ-గిరిజన యువకులు



సాంకేతికతను అందిపుచ్చుకుని, అభివృద్ధి సాధించవచ్చని, ఈ దిశగా ఆదివాసీ-గిరిజనులందరూ ఏకతాటిపైకి రావాల్సిన అవసరం ఉందన్నారు. మీరు ఒక్క అడుగు ముందుకేస్తే, మీ కోసం వంద అడుగులు ముందుకు వేయడానికి%ు% ప్రభుత్వాలు సిద్ధంగా ఉన్నాయనే విష యాన్ని ఆదివాసీ-గిరిజన సోదరులు గ్రహించాలని చెప్పారు. దేశ జనాభాలో ఆదివాసీలు దాదాపుగా 10 కోట్ల మంది ఆదివాసీలు ఉన్నారన్నారు. ప్రకృతిని ప్రేమించే వీరి సంస్కృతి గొప్పదన్నారు. కల్మషం లేకుండా సాంప్రదాయ విలువలను కాపాడే వీరి నిజాయితీ గొప్పదన్నారు. కార్యక్ర మంలో రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వడిత్యా శంకర్ నాయక్ ప్రసంగించారు. గిరిజన సంప్రదాయాలతో అతిధులను కళాకారులు స్వాగతం పలికారు ఇంత భారీగా ఏర్పాటు చేసిన వారిని కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా త్యాగరాజ స్వామి 178వ ఆరాధన మహోత్సవం.

### -ఆలయ కమిటీ చైర్మన్ ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు.

నంద్యాల ఆంధ్ర నంద్యాల జనవరి 20: నంద్యాల పట్టణంలోని "శ్రీ సీతారామలక్ష్మణ హనుమత్ సమేత త్యాగరాజ స్వామి" దేవస్థానం నందు స్వస్తికి క్రోధి నామ సం?ర శనివారం 18వ తేదిన సద్గురు శ్రీ త్యాగరాజ స్వామి వారి 258 వ జయంతి మరియు 178 వ ఆరాధన కార్యక్రమములు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్, రాష్ట్ర నాయి బ్రాహ్మణ సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఊడు మల్పురం మల్లుగాళ్ల సుబ్బరాయుడు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 178వ ఆరాధన కార్యక్రమం పురస్కరించుకొని శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత త్యాగ రాజస్వామి దేవస్థానం నందు ఉదయం నుంచి శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు, విశేష అలంకరణ కార్యక్రమములు నిర్వహించారు. ప్రముఖ సంగీత విద్వాంసుల జి.కళ్యాణి, వి.హిమబిందు, పి.చంద్రశేఖర్, రమణయ్య వారిచే పంచరత్న కీర్తనలు, కచేరీ, గీతా



పారాయణం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే క్రాంతి నగరం రామకృష్ణ మరియు వెంకటేశ్వర్లు నాదస్వర బృందం వారు శ్రీ త్యాగరాజ స్వామి సంకీర్తనలతో భక్తులను అలరించారు. అనంతరం సాయంకాలం శ్రీ త్యాగరాజ స్వామి వారిని ఆలయ పురవీధుల గుండా



ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విచ్చేసిన భక్తాదులందరికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో యం. సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, రామ మద్దయ్య (టిడిపి కౌన్సిలర్), యం.శీనయ్య (ట్రెజరర్, నాగ పుల్లయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బంధువులు, మిత్రులు, భక్తులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

## మహిళా సాధికారతకు నిలువెత్తు రూపం సావిత్రి భాయి పూలే.

### -స్త్రీ అక్షర జ్యోతి మహిళా దిక్సూచి.

**ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 20:** దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయులు అధ్యాపకుల ఆర్గనైజేషన్ , ఆధ్వర్యంలోశ్రీమతి. సావిత్రి భాయి పూలే ఉత్తమ ఉపాధ్యాయ అవార్డులకు నంద్యాలకు చెందిన బాల అకాడమీ విద్యా సంస్థ ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఎం.మాధవీలత ఎంపికయ్యారు.ఉత్తమ ప్రతిభావంతురాలుగా గత 20 సంవత్సరాలుగా బాల అకాడమీ విద్యా సంస్థ ప్రధాన ఉపాధ్యాయురాలుగా పనిచేస్తూ ఉత్తమ నాణ్యత, ఆధునికతో కూడిన విద్యా విధానాన్ని విద్యార్థులకు అందిస్తున్నారు సృజనాత్మకతతో కూడిన విద్యను మొదటిసారిగా ప్రారంభించి కొనసాగిస్తూ సాధారణ ప్రతిభ కలిగిన విద్యార్థులు సైతం మొదటి ర్యాంకులు తెచ్చేలాగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యార్థులను అత్యున్నత ప్రతిభావంతులుగా తీర్చిదిద్దడంలో ఆమె చేస్తున్న నిర్విరామకృషిని సేవలను ,అంకిత భావాన్ని స్ఫూర్తిని గుర్తించిన దక్షిణాది ప్రైవేటు ఉపాధ్యాయుల




ఆర్గనైజేషన్ నిర్వాహకులు 2025 జనవరి 3వ తేదీన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మాస ఉత్సవాలలో భాగంగా గుంటూరులో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు చేతులమీదుగా శ్రీమతి. సావిత్రిబాయి పూలే జాతీయ ప్రతిభా అవార్డును మాధవీలత అందుకోవడం జరిగినది.ఈ కార్యక్రమం గుంటూరు లోని వెంకటేశ్వర విజ్ఞాన మందిరం నందు నేడు దక్షిణాది రాష్ట్రాల నుండి సెలెక్ట్ చేసిన ఉత్తమ ప్రిన్సిపల్స్ మరియు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడమైనది ఈ పై కార్యక్రమంని వండర్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ వారు వరల్డ్ రికార్డు గా ప్రకటించి సర్టిఫికెట్ ప్రదానం చేయడమైనది ఒకే వేదిక మీద సుమారు 185 ఉత్తమ ప్రధాన ఉపాధ్యాయులని ఒకే వేదిక మీద వివిధ రాష్ట్రాల నుండి సన్మానించడం వరల్డ్ రికార్డు గా పేర్కొనడమైనది. మహిళ విద్యావంతురాలు అయితే కుటుంబ భవితవ్యం మరియు దేశం యొక్క స్థితిగతులలో అనూహ్యమైన మార్పు సాధించవచ్చు అని ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రొఫెసర్ వసుంధర దేవి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గుంటూరు ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, శ్రీ. మాలినేని. పెరుమాళ్ళు చైర్మన్ మాలినేని గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ , శ్రీమతి.అంగలకుదురు గాయత్రీ దేవి డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ గుంటూరు, ఎన్. వెంకటేశ్వర్లు స్టేట్ ప్రెసిడెంట్ యుటిఎఫ్ , శ్రీమతి. కె.వసుంధర ప్రొఫెసర్ బయోటెక్నాలజీ ,తదితరులు పాల్గొన్నారు.

# వివో ఏల పై రాజకీయ వేధింపులు, తొలగింపులు ఆపాలి

## -బేతంచర్ల వివోఏ లక్ష్మీదేవి ఆత్మహత్య ప్రయత్నం నీకి కారకులైన వారిని సస్పెండ్ చేయాలి.



ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 20:
రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని బేతంచెర్ల వివోఏ లక్ష్మీదేవి ఆత్మహత్య ప్రయత్నానికి కారకులైన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ సోమవారం నాడు నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు వివోఏ సంఘం నంద్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాకు ఏపీ వెలుగు యానిమేటర్ల ఉద్యోగుల సంఘం సిఐటియు జిల్లా అధ్యక్షులు కే సోమన్న అధ్యక్షతన జరిగిన ధర్నాకు వివోఏల సంఘం జిల్లా కార్యదర్శి తిరుపతయ్య హాజరై మాట్లాడుతూ వివో రాజకీయ వేధింపులు తొలగింపులు ఆపాలని చాలా సందర్భాల్లో అధికారులకు ఎమ్మెల్యేలకు ఎంపీలకు వినతి పత్రాలు ఇచ్చిన వివో ల పై రాజకీయ వేధింపులు తొలగింపులు ఆగడం లేదని వివోఏలను తొలగించలన్న ఉంచాలన్న గ్రామ సంఘం తీర్మానం కంపల్సరీ అయినా రాజకీయంగా ఎటువంటి జనరల్ బాడీ సమావేశాలు నిర్వహించకుండా రాజకీయంగా తొలగింపు చేయడం వలన వివోఏలు మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్నారని బేతంచెర్ల సంబంధించి లక్ష్మీదేవి ఆత్మహత్య ప్రయత్నం కారకులైన ఏపిఎం ను మరియు సీసీలను వెంటనే సస్పెండ్ చేసి వెంటనే అరెస్టు చేయాలని తొలగించిన వివో ఏ లను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని వివోఏలకు సంబంధించిన గత ఆరు నెలల నుండి ఎటువంటి గౌరవ వేతనం రావడం లేదని అధికారులు స్పందించి పెండింగ్లో ఉన్న గౌరవ వేతనం వెంటనే విడుదల చేయాలని నంద్యాల జిల్లాలోని వివో ఎ లు అందరికీ ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు లేకపోతే ఏపీ వెలుగు యానిమేటర్ల సంఘం సిఐటియు ఆధ్వర్యంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకరయ్య, వెంకటరమణ, భాస్కర్, రామ్ మద్దిలేటి, మధు, నాగేంద్ర, కృష్ణారెడ్డి లో నాయకత్వం వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా వివోఏలు 150 మంది పాల్గొన్నారు.

# గర్భిణీ మహిళా పై స్కూటర్ తో గుద్దిన జూనియర్ డాక్టర్స్ పై చర్యలు చేపట్టాలి.




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:
మహానంది గ్రామానికి చెందిన మౌనిక రాజశేఖర్ లను శాంతిరాం హాస్పిటల్లో మెడికల్ కాలేజీకి సంబంధించిన వారిపై బైక్ తో ఢీ కొట్టి గర్భిణీ మహిళా అనే ఏమాత్రం కనికరం లేకుండా అక్కడనుండి నిర్లక్ష్యంగా పారిపోవడం దుర్మార్గమని వెంటనే శాంతిరాం హాస్పిటల్ యజమాన్యం సీసీ కెమెరాలలో జూనియర్ డాక్టర్లను గుర్తించి వారికి ట్రీట్మెంట్ చేసి నష్టపరి హారం అందజేయాలని సిపిఐ మహానందిమండల కార్యదర్శి ఆర్ సామెలు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మహానంది గ్రామానికి చెందిన మౌనిక.22 సంవత్సరాలు. భర్త రాజశేఖర్ కుమారుడు. రోలెక్స్ ఈరోజు ఉదయం నంద్యాల శాంతిరాం హాస్పిటల్ లో గర్భిణీ చెకింగ్ కొరకు హాస్పిటల్ దగ్గర. పార్కింగ్ ప్లేస్ లో బైక్ పెడుతుండగా శాంతిరాం మెడికల్ కాలేజ్ కి సంబంధించిన జూనియర్ డాక్టర్స్. స్కూటీ పై వేగంగా వచ్చి. వీరి బైకును గుద్ది కింద పడిన పట్టించుకోకుండా పరారైన జునియర్ డాక్టర్స్. శాంతిరాం మెడికల్ కాలేజీ యజమాన్యం సీసీటీవీ పురిటేజ్ ఆధారంగా ఆ జూనియర్ డాక్టర్స్ పై. చర్యలు తీసుకుని. బాధితులకు న్యాయం చేయాలని సిపిఐ పార్టీ మహానంది మండల కార్యదర్శి ఆర్ సామేలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హాస్పిటల్ ఆవరణలో పెద్ద ఎత్తున ఆందోళన నిర్మిస్తామని పై నాయకులు హెచ్చరించారు.

# వాల్మీకులకు అండగా నిలిచే వారిని విమర్శించే అర్హత మీకు లేదు.

## -ఎంవీఆర్పీఎస్



ఆంధ్ర ప్రగతి నంద్యాల టౌన్ జనవరి 20:
నంద్యాల వాల్మీకిరామమందిర్ సమీపంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఎంవీఆర్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు బోయపులికొండన్న,రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు,రాష్ట్ర అధికార ప్రతినిధి గోపాల్,రాష్ట్ర యూత్ ఉపాధ్యక్షులు వెంకటేష్,కర్నూల్ జిల్లా ప్రధానకార్యదర్శి రాజశేఖర్,ఉద్యోగ నేత చౌడప్ప,శేఖర్ ,రాష్ట్ర సహాయకార్యదర్శి స్వామినాయుడు,అనంతపూర్ జిల్లా అధ్యక్షులు చంద్ర,గుంతకల్ నియోజకవర్గ అధ్యక్షులు రమేష్,నంద్యాల జిల్లా ప్రదాన కార్యదర్శి మురళి,డోన్ నియోజకవర్గ అధ్యక్షులు హనుమప్ప,పాణ్యంనియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాసులు,బనగానపల్లె నాయకులు భాస్కర్,తిరుపాలు,పెద్దయ్య లు మాట్లాడుతూ..మా హక్కులను అనుభవిస్తూ,మమ్మల్ని విమర్శించే అర్హత ఎవరికిలేదు,వాల్మీకులు అభివృద్ధి చెందినారని చెప్పే హక్కు అర్హత ఎవరికిలేదని,విమర్శలు చేసేముందు మేము ఎక్కడ అభివృద్ధి చెందామో ఆధారాలు చూపెట్టి మాట్లాడాలని మేము కోల్పోయిన హక్కులను మాత్రమే కోరుతున్నామని,ఎవరి హక్కులనో తీసి మాకు ఇవ్వమని అడగటం లేదని ,మా న్యాయమైన కోర్కెను తీర్చేందుకు ప్రయత్నించే వారిని విమర్చించే హక్కు మీకు లేదని,మా తరుపున మాట్లాడే వారికి మేము అండగా నిలబడతామని .మీకు అన్యాయం ఏదైనా జరుగుతే ప్రభుత్వాల్ని అడగాలి కానీ, వాల్మీకులు కోల్పోయిన ఎస్టి హెూదాను పునరుద్ధరణ చెయ్యమని కోరితే మీకు నొప్పిఏమిటి ,మేము మీకుల ప్రస్తావన చెయ్యనప్పుడు,మాకులం పేరుతో మాట్లాడే అర్హత మీకెక్కడిది అని ఎంవిఆర్పీఎస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రాజ్యాంగ వ్యతిరేక విధానాలతో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తికి, పౌరహక్కులకూ ప్రమాదం

## -సిపిఐ( యం.యల్) లిబరేషన్ పార్టీ పొలిటి బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి.శంకర్




ఆంధ్ర ప్రగతి కర్నూల్ జనవరి 20:
జనవరి 20 వ తారీఖు సోమవారం కర్నూలు నగరంలోని అంబేద్కర్ భవన్లో సిపిఐ(యమ్.యల్) లిబరేషన్ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల "రాజ్యాంగ పరిరక్షణ" సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథులుగా లిబరేషన్ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు కామ్రేడ్ వి. శంకర్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి బి.బంగార్రావు పాల్గొన్నారు. సౌహార్ద అతిథులుగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మునెప్ప పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పార్టీ ఉమ్మడి కర్నూలు జిల్లా నాయకులు పిక్కిలి వెంకటేశ్వర్లు అధ్యక్షత వహించారు.
ఈ సందర్భంగా కామ్రేడ్ వి.శంకర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో ఏమాత్రం భాగస్వామ్యం లేని ఆర్.ఎస్.ఎస్ సంస్థ అధినేత మోహన్ భగవత్ దేశ స్వాతంత్ర్యానికి కొత్త భాష్యం చెపుతున్నారని, ఇటువంటి శక్తుల చేతుల్లో దేశం ఎక్కువ కాలం ఉంటే దేశం 100 ఏళ్ళు వెనక్కి వెళ తుందని. అటువంటి లక్ష్యంతోనే మోడీ, అమిత్ షా ల నేతృత్వంలో బిజెపి పాలన కొనసాగిస్తూ రాజ్యాంగాన్ని మార్చాలని ప్రయత్నం చేస్తోందని చెప్పారు. ప్రజలు వారి ప్రయత్నాలను తిప్పికొట్టి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలనీ, తెలుగు నేలపై నుంచి మతోన్మాద రాజకీయాలను తరిమి కొట్టాలనీ పిలుపునిచ్చారు.
రాష్ట్ర కార్యదర్శి బి బంగార్రావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో బిజెపి అధికారంలో లేకపోయినా టిడిపి, జనసేనల భుజాలపై స్వారి చేస్తూ వారి మతోన్మాద రాజకీయాలను ఇక్కడ వ్యాప్తి చేసే విధంగా వ్యవహరిస్తుందనీ, అందుకు సహకరించడం తప్ప నిరాకరించలేని బలహీన పరిస్థితుల్లో టిడిపి జనసేనలు ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రజలు నిత్యావసరాల నుంచి హక్కుల సాధన వరకూ చైతన్యవంతమైన పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.
ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర స్టాండింగ్ కమిటీ సభ్యులు ఉదయ్ కిరణ్, రాష్ట్ర కమిటీ సభ్యులు రమణయ్య, ఏ నాగరాజు, హెచ్ వేమన, పార్టీ కడప జిల్లా నాయకులు బి.ఓబయ్య,చంద్రశేఖర్, అన్నమయ్య జిల్లా నాయకులు విశ్వనాథ్,చెన్నయ్య అనంతపూర్ జిల్లా నాయకులు టీఎస్.వలి, కర్నూలు జిల్లా నాయకులు నాగార్జున, మునిస్వామి తదితరులు ప్రసంగించారు. ఈ సదస్సుకు రాయలసీమ అన్ని జిల్లాల నుండి 200 మంది కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# ప్రభుత్వ,ప్రైవేట్ రంగం లో యువత తమ నైపుణ్యంతో ఉద్యోగ అవకాశాలను పొందాలి.

## -జి.రామకృష్ణా రెడ్డి :రామకృష్ణ విద్యాసంస్థల అధినేత.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 20:**
ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరమ్ 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను నంద్యాలలో సోమవారం నాడు రామకృష్ణ విద్యా సంస్థల అధినేత డా ఎ.జి.రామకృష్ణా రెడ్డి విడుదల చేశారు. అనంతరం డా జి.రామకృష్ణా రెడ్డి మాట్లాడుతూ.. మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని నిరుద్యోగులు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే నోటిఫికెషన్స్ వినియోగించుకోవాలని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ, ప్రైవేట్ రంగం లో కూడా యువత తమ నైపుణ్యం తో ఉద్యోగ,ఉపాధి అవకాశాలను పొందాలని వారు అన్నారు అదేవిధంగా చదువుకున్న యువత స్వయంగా తమ స్వసక్తి తో అభివృద్ధి చెందాలని ఆయన యువతకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నిరుద్యోగుల ఫోరమ్ అధ్యక్షులు శ్రీరాములు నరసింహ రాజు, డెమొక్రటిక్ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేక్.రియాజ్, ఆర్ పి ఎస్ ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, అధ్యక్షులు ఓబులేసు,వెంకట్ చిన్న,జయన్న రాయలసీమ యూనివర్సిటీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరంను సద్వినియోగం చేసుకోండి.

## -పశు వైద్యులు డాక్టర్ శివానంద్.




ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి20:
ఉచిత పశువైద్య శిబిరంను పాడి రైతులు సద్వినియోగం చేసు కోవాలని గాజులపల్లె పశు వైద్యులు డాక్టర్ శివానంద్ పేర్కొన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ.. మహానంది మండలం గాజులపల్లి గ్రామంలోని పశు వైద్య కేంద్రంలో, మంగళవారం నిర్వహించే పశు వైద్య శిబిరంను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 20వ తేదీ నుంచి 31వ తేదీ వరకు గ్రామాల్లో ఉచిత పశువైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# త్వరలో వాట్సాప్ ద్వారా జనన, మరణ ధృవీకరణ పత్రాలు.!

**-ముందుగా తెనాలీలో ప్రయోగాత్మక పరిశీలన.**
**-డేటా ఇంటిగ్రేషన్ సహా సాంకేతిక సవాళ్లను పరిశీలించండి.**
**-దీని ఫలితాలను బట్టి త్వరలో రాష్ట్ర వ్యాపంగా అమలు.**
**-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్.**
**-వాట్సాప్ గవర్నెన్స్, ఏపీ సీఆర్ఎస్ అమలుపై ఆర్టీజీఎస్‌లో సమీక్ష.**



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 20:
ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశయాలకనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే ప్రజలకు వాట్సాప్ గవర్నెన్స్ సేవలు అందించనుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ తెలిపారు. ఇందులో భాగంగా వాట్సాప్ ద్వారా ప్రజలకు త్వరలోనే జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సదపాయం కూడా కల్పిస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన కసరత్తులో భాగంగా ఈ నెలలోనే తెనాలీలో ప్రయోగాత్మకంగా ఈ ప్రక్రియను పరిశీలించనున్నట్లు వెల్లడించారు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా పౌరులకు జనన, మరణ ధృవీకరణ పత్రాలు పొందే సేవలు కల్పించే ప్రక్రియపైన సోమవారం సచివాలయంలోని రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ లో సంబంధిత శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సేవలు పౌరులకు మరింత సులభతరం చేయాలనే సదాశయంతో ముఖ్యమంత్రి వాట్సాప్ గవర్నెన్స్ సదుపాయాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంకల్పించారన్నారు. ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆయన ఆర్టీజీఎస్ అధికారులను సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. వాట్సాప్ గవర్నెన్స్‌లో భాగంగా జనన మరణ ధృవీకరణ పత్రాల సేవలు కల్పించడమనేది కీలకమైందని, దీనికి సంబంధించిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ సేవలను పగడ్బందీగా ప్రజలకు అందిచేలా చర్యలు తీసుకోవాలన్నారు. తెనాలీలో ముందుగా దీన్ని ప్రయోగాత్మకంగా పరిశీలించాలని సూచించారు. అక్కడ క్షేత్రస్థాయిలో ఎదురయ్యే ఇబ్బందులు, సాంకేతికంగా ఎదురయ్యే ఇబ్బందులను సునిశితంగా పరిశీలించి అధ్యయనం చేసి తదనుగుణంగా ఈ వ్యవస్థను పటిష్టంగా అమలు చేయాలని సూచించారు. దీనికి కావాల్సిన అన్ని విధాల సహకారాన్ని పంచాయతీరాజ్, వైద్య ఆరోగ్య శాఖ, పురపాలక శాఖలు ఆర్టీజీఎస్ అధికారులకు అందించాలని సూచించారు. ఆర్టీజీ శాఖ ముఖ్య కార్యదర్శి ఎస్. సురేష్ కుమార్ మాట్లాడుతూ వాట్సాప్ గవర్నెన్స్‌ను అమలు చేయడానికి కావాల్సిన ఏర్పాట్లన్నీ ఆర్టీజీఎస్ సిద్ధం చేసిందన్నారు. జనన మరణ ధృవీకరణ పత్రాలు వాట్సాప్ ద్వారా జారీ చేసే ప్రక్రియ కూడా క్షేత్రస్థాయిలో ఎలాంటి లోపాలకు తావివ్వకుండా చేసేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఆర్టీజీఎస్ ముఖ్య కార్యనిర్వహణాధికారి కె. దినేష్ కుమార్ మాట్లాడుతూ ఈ నెలలోనే తెనాలీ మండలంలోని మొత్తం పంచాయతీల్లో, తెనాలీ పురపాలక సంఘంలో వాట్సాప్ ద్వారా జనన మరణ ధృవీకరణ పత్రాల జారీకి సంబంధించిన సాంకేతిక ప్రక్రియను ప్రయోగాత్మకంగా పరిశీలించి చూస్తామన్నారు. వాట్సాప్ ద్వారా ఈ సర్టిఫికెట్ల జారీ కొరకు ఆర్టీజీఎస్ ప్రత్యేకంగా ఆంధ్రప్రదేశ్ సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్ పేరిట ఒక పోర్టల్‌ను రూపొందించామన్నారు. ఇందులో జనన మరణ నమోదు డేటా మొత్తం అనుసంధానం చేస్తున్నామని తెలిపారు. డాటా లేక్ ఏర్పాటు పనులు కూడా చురుగ్గా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒకసారి జనన, మరణ ధృవీకరణ పత్రం జనరేట్ అయితే ఆ వెంటనే సంబంధిత పౌరుల వాట్సాప్‌కు సందేశం పంపండంతో పాటు, ఆ వెంటనే వాట్సాప్ ద్వారానే ఈ పత్రాలు డౌనులోడు చేసుకునే సదుపాయం కూడా కల్పిస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణబాబు, పురపాలక శాఖ కార్యదర్శి కె. కన్నబాబు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ. సూర్యకుమారి, పంచాయతీరాజ్ శాఖ సంచాలకులు కృష్ణ తేజ, గ్రామవార్డు సచివాలయ శాఖ సంచాలకులు శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# దావోస్ పర్యటనలతో సాధించేదేమిటి ?



దావోస్‌లో ప్రపంచ పెట్టుబడుల సదస్సుకు ఇరు తెలుగు రాష్ట్రాల సిఎంలు రేవంత్ రెడ్డి, చంద్రబాబు నాయుడులు వెళ్లారు. పెట్టుబడులే లక్ష్యంగా వీరు అడుగులు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఉన్న బ్రాండ్‌తో తెలంగాణ సిఎం రేవంత్ రెడ్డి తనవంతు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇది ఆయనకు రెండో పర్యటనగా కలిసివస్తుందేమో చూడాలి. చంద్రబాబుకు ప్రపంచంలో సొంత బ్రాండ్ ఇమేజ్ ఉంది. అమరావతి కొత్త రాజధానిగా అవతరించినందున ఆయనకు సానుకూలత కాగలదు. అయితే ఇదంతా ఒక ఎత్తయితే.. సింగపూర్‌లా రాష్ట్రాలను అభివృద్ధి చేసేందుకు స్థానికంగా ఉన్న యువతకు ప్రోత్సాహం ఇవ్వాల్సి ఉంటుంది. స్థానిక వనరులు, స్థానిక యువతను ప్రోత్సహిస్తే ఆదాయవనరులు కూడా పెరగగలవు. కానీ మేక్ ఇన్ ఇండియా అంటున్న ప్రధాని కూడా పెద్ద ఎత్తున ఈ రకమైన ప్రోత్సాహం ఇవ్వడం లేదు. దేశీయంగా యువతకు ఉపాధి కల్పించడానికి బ్యాంకులను ప్రోత్సహించాలి. విరివిగా రుణాలు ఇవ్వాలి. వ్యవసాయం, వ్యవసాయాధిరత పరిశ్రమలు, కోళ్లు, పశువులు, గొర్లు, మేకల పెంపకం వంటి వాటికి అవసరమైతే వడ్డీరహిత రుణాలను ఇవ్వగలగాలి. యువత విదేశాలవైపు చూడకుండా ఉండాలంటే ఇలాంటి స్వయం ఉపాధి రంగాలను ప్రోత్సహించాల్సి ఉంటుంది. విదేశీ కంపెనీలను, పెట్టుబడులను ఆహ్వానించి పెద్ద ఎత్తున ఏదో చేయాలన్న ఆలోచన కూడా సరికాదు. ప్రభుత్వ రంగాన్ని, ఉద్యోగులను కుదించడం, సంక్షేమాన్ని వదిలేసి యూజర్ ఛార్జీలు వసూలు చేయడం ఇలాంటి వాటిని కొత్తగా పాలసీలు, విజన్ పేరుతో అమలు చేసేందుకు ఎపిలో కూటమి ప్రభుత్వం సన్నద్ధమవుతోంది. రెగ్యులేటరీ కమిషన్లు, ప్రైవేటీకరణకు వీలుగా ప్రత్యేక వ్యవస్థలు ఏర్పాటు చేయబోతు న్నారు. తెలుగుదేశం కూటమి ప్రభుత్వ పాలనలో అన్నిటిలోనూ ప్రపంచబ్యాంకు విధానాలు గోచరిస్తున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. స్వర్ణాంధ్ర విజన్ 2047, వివిధ రంగాలపై తీసుకొచ్చిన సుమారు 22 పాలసీల్లో గతంలో ప్రపంచబ్యాంకు ఏదైతే చెప్పిందో వాటిని మళ్లీ వేర్వేరు రూపాల్లో తిరిగి తెస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. అయితే అవి ఎలా వున్నా.. స్థానికంగా ఉన్న వనరులతో స్థానిక యువతను ప్రోత్సహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి. తక్కువ పెట్టుబడులతో పెద్ద మొత్తంలో ఉపాధికి అవకాశాలను అన్వేషించాలి. విదేశీ పెట్టుబడులు అనగానే ముఖ్యంగా విద్యుత్, నీటిని వ్యాపారం చేయడం, అడిగిన వారికి భూములు అప్పగించడం, పట్టణ ప్రాంతాల్లో పెద్దపెద్ద వ్యాపార సంస్థలకు అనువుగా అర్బన్ ల్యాండ్ సీలింగ్ చట్టాన్ని సవరించడం, వ్యవసాయంలో యాంత్రీకరణ పెంచడం, ప్రభుత్వ ఉద్యోగాల సంఖ్యను తగ్గించడం, విదేశీ వ్యాపార సంస్థలకు ఎటువంటి అడ్డంకులూ లేకుండా చేయడం వంటి అంశాలు తునమీదకు వస్తున్నాయి. మరీ ముఖ్యంగా వ్యవసాయ భూములను పారిశ్రామిక ప్రాంతాలుగా మార్చడం, ఆహార పంటల స్థానంలో వాణిజ్య పంటలు పెంచడం, ఆహార ఉత్పత్తులను తగ్గించడం ఇవన్నీ కూడా ఆందోళనకర అంశాలు మారుతున్నాయి. ప్రధానంగా వ్యయసాయ భూములను బలవంతంగా లాక్కుని కార్పోరేట్లకు కట్టబెడు తున్నారు. ఇలాంటి పరిస్థితి పోవాలి. కొత్తగా తీసుకొచ్చే పరిశ్రమలు, పారిశ్రామిక పాలసీల్లో లక్షల మందికి ఉపాధి కల్పన ఉంటుందని పేర్కొంటున్నారు. కానీ ఎక్కడా అలాంటిదేమీ కనిపించడం లేదు. విదేశీ పెట్టుబడులకు దాసోహమంటూ ఇక్కడి వనరులను దోచిపెడుతున్న పాలకులు దేశీయంగా యువత ముందుకు వస్తే మాత్రం..ఓ పైసా వడ్డీకూడా తగ్గించడం లేదు. ఉచిత విద్యుత్ ఇవ్వరు. భూములు ఇవ్వరు. నీరు ఇవ్వరు. దీనిని బట్టి ప్రపంచీకరణ ప్రభావంతో దేశంలో విదేశీయుల పెత్తనం పెరగిపోవడం ఖాయం. అదే సమయంలో ఉత్పాదకతలో సాంకేతికతను పెంచాల్సి ఉంది. ఆధునీకరణ పేరిట ఇప్పటికే ఉన్న ఉపాధి పోతుంటే కొత్త ఉపాధి వస్తుందని మభ్యపెట్టడం తప్ప మరొకటి కాదు. వ్యవసాయంలో యాంత్రీకరణ, పారిశ్రామిక ఆధునీకరణ అవసరమే. అయితే అది ఉన్న ఉపాధిని దెబ్బతీయకుండా చూసుకోవాలి. సంస్కరణల్లో భాగంగా ఉద్యోగాలను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఖర్చును తగ్గించుకోవాలని కేంద్ర రాష్ట్రాల ప్రభుత్వాలు చూస్తున్నాయి. తమపై భారం లేకుండా చూడాలని చూస్తున్నారు. జీతాలు, పెన్షన్లు తగ్గించుకోవాలన్న క్రమంలో ప్రైవేట్ పెట్టుబడులకు పెద్దపీట వేస్తున్నారు. దావోస్ లాంటి సదస్సులు ఇందుకు వేదికగా మారుతున్నాయి. ప్రభుత్వం ప్రైవేటు ఇండిస్ట్రియల్ పార్కులు తెచ్చి రైతులు నేరుగా వారికి భూములు అప్పగించొచ్చనీ ప్రకటించడమే కాకుండా రాయితీలూ ఇస్తామని ప్రభుత్వం చెబుతున్నది. గతంలో తీసుకొచ్చిన సరళీకరణ విధానాల్లో పారిశ్రామిక అవసరాలకు తగిన విధంగా భూములు కేటాయింపులు జరపాలనేది కీలకమైన షరతు. దీన్ని ఇప్పుడు పాలసీ రూపంలో ముందుకు తీసుకొచ్చారు. అయితే ఇదంతా చేసే బదులు ఎవరికి వారు స్వయం ఉపాధి రంగాన్ని ఎంచుకుంటే బ్యాంకు రుణాలు, నీటి సదుపాయాలు, విద్యుత్ సౌకర్యాలు ఇస్తే దేశీయంగానే చిన్నచిన్న పరిశ్రమలు స్థాపన సులువు కాగలదు. దానికి దావోస్ లాంటి సదస్సులకు వెళ్లడం, వెంపర్లాడడం, బతిమాడం వంటివన్నీ చేయకుండానే లక్ష్యం నెరవేర్చుకోగలం. కేవలం ఉన్న మానవ వనరులను,సహజ వనరులను ఉపయోగించుకుంటే మంచిది. అలాంటి ప్రయత్నాలు మొదలు కావాలి. ఎన్‌డిఎ భాగస్వామిగా ఉన్న చంద్రబాబు లాంటి వారు ఇలాంటి ప్రయత్నాలు చేయాలి. దేశీయంగా రుణాలను ఇచ్చేందుకు పారదర్శక విధానం అమలు కావాలి. తక్కువ వడ్డీలకు రుణాలు ఇచ్చేలా పాలసీలను రూపొందించాలి. అప్పుడే ఉపాధి పెరుగుతుంది. పరిశ్రమలు వస్తాయి. స్వయం ఉపాధి పెరుగుతుంది. ద్రవ్యోల్బణం తగ్గుతుంది. దావోస్ పర్యటనలతో డబ్బు వృధా చేసుకునే బదులు దేశీయ ఆలోచనలతో ముందుకు నడవడం అవసరం.

# సైఫ్ కేసులో కోర్టులో ఇద్దరు లాయర్ల మధ్య గొడవ



ముంబై,జనవరి20:
బాలీవుడ్ నటుడు సైఫ్ అలీఖాన్‌పై దాడి చేసిన వ్యక్తిని ముంబై పోలీసులు అరెస్టు చేశారు. ఆదివారం మధ్యాహ్నం ముంబై మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ ముందు నిందితుడిని హాజరుపరిచారు. ఈ సందర్భంగా కోర్టులో నాటకీయ పరిణామాలు చోటుచేసుకున్నాయి. నిందితుడు షెహజాద్ మహమ్మద్ తరఫున వాదించేందుకు ఇద్దరు లాయర్లు గొడవపడ్డారు. దీంతో న్యాయమూర్తి వారిద్దరి మధ్య సయోధ్య కుదిర్చారు. ఇంతకూ ఏం చేశారంటే.. సైఫ్ అలీఖాన్‌పై కత్తితో దాడిచేసిన కేసులో నిందితుడు షరీఫుల్ ఇస్లాం షెహజాద్ మహమ్మద్ రోహిల్లా అమీన్ ఫకీర్ (30)ను ఆదివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. బంగ్లాదేశ్‌కు చెందిన అతడిని థాణేలో అటవీ ప్రాంతంలో ఉన్న ఒక లేబర్ క్యాంప్ వద్ద అదుపులోకి తీసుకున్నారు. అక్కడి నుంచి ముంబైకి తరలించారు. అనంతరం భారీ బందోబస్తు నడుమ మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరపరిచారు. నిందితుల బోనులో నిలబడి ఉన్న షెహజాద్‌ను.. పోలీసులపై ఏమైనా ఫిర్యాదులు ఉన్నాయా అంటూ న్యాయమూర్తి ప్రశ్నించారు. దానికి అతడు వ్యతిరేకంగా సమాధానం ఇచ్చాడు. ఈ క్రమంలో షెహజాద్ వద్దకు వెళ్లిన ఓ లాయరు.. అతని తరఫున తాను వాదిస్తానంటూ వకాలత్ పత్రంపై సంతకం చేస్తున్నాడు. అంతలోనే మరో న్యాయవాది కూడా నిందితుని వద్దకు వెళ్లి తాను వకాల్తా పుచ్చుకుంటానంటూ సంబంధిత పత్రాలపై సంతకం కోసం ప్రయత్నించాడు. దీంతో ఇద్దరు లాయర్లు కోర్టు హాలులోనే వాదులాడుకున్నారు. దీంతో జోక్యం చేసుకున్న న్యాయమూర్తి.. ఇద్దరూ ఒక టీమ్‌గా అతని తరఫున వాదనలు వినిపించవచ్చని తెలిపారు. దానికి ఆ ఇద్దరు లాయర్లు కూడా సమ్మతించారు. కాగా, నిందితుడికి న్యాయస్థానంలో హాజరుపర్చగా ఐదు రోజుల పోలీస్ కస్టడీకి పంపిందని, ఈ దాడి వెనుక అంతర్జాతీయంగా ఏదన్నా కుట్ర ఉందా అన్న కోణంలో కేసు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు. బంగ్లాదేశ్ నుంచి ఐదు నెలల క్రితం భారత్‌కు అక్రమంగా వచ్చిన నిందితుడు తన పేరును విజయ్ దాస్‌గా మార్చుకున్నాడు. తర్వాత హౌస్ కీపింగ్ సహా చిన్నచిన్న పనులు చేసేవాడు. ఆ ఇల్లు నటుడు సైఫ్ అలీఖాన్‌దని తనకు తెలియదని, కేవలం చోరీ కోసమే అందులో ప్రవేశించినట్టు నిందితుడు తెలియజేసినట్టు పోలీస్ వర్గాలు వెల్లడించాయి.

# ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో దోషి సంజయ్ రాయ్‌కి జీవితఖైదు

**తామంతా దోషికి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశామన్న సీఎం మమత**
**ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారని వ్యాఖ్య**
**ఒకవేళ పోలీసుల చేతుల్లోనే ఉంటే వారు దోషికి ఉరిశిక్ష పడేలా ప్రయత్నించే వారన్న సీఎం**

కోల్‌కతా:
కోల్‌కతా ట్రైనీ వైద్యురాలిపై హత్యాచార కేసులో తాజాగా వెలువడిన తీర్పుపై బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అసంతృప్తి వ్యక్తం చేశారు. తామంతా దోషి సంజయ్ రాయ్ కి మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశామని ఆమె పేర్కొన్నారు. కానీ, కోర్టు అతనికి జీవితఖైదు విధించిందని చెప్పారు.
ఈ కేసును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా సీబీఐకి బదిలీ చేశారని అన్నారు. ఒకవేళ పోలీసుల చేతుల్లోనే ఉంటే వారు దోషికి ఉరిశిక్ష పడేలా వందశాతం ప్రయత్నించే వారని సీఎం మమత పేర్కొన్నారు.
అటు, ఆర్‌జీ కర్ మెడికల్ కాలేజీ విద్యార్థులు కూడా సీల్దా కోర్టు దోషికి జీవితఖైదు విధించడం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వారు న్యాయస్థానం ఎదుట ఆందోళనకు దిగారు. సంజయ్ రాయ్ కి ఉరిశిక్ష విధించాలని విద్యార్థులు నిరసన తెలిపారు. తమ వద్ద అన్ని ఆధారాలు ఉన్నాయని, సీల్దా కోర్టు తీర్పుపై హైకోర్టుకు వెళతామని ప్రకటించారు. కాగా, న్యాయస్థానం ఇది అత్యంత అరుదైన కేసు కేటగిరీలోకి రాదని, అందుకే సంజయ్ రాయ్‌కి మరణశిక్ష విధించలేమని పేర్కొంది. ఇదే అంశంపై కోల్‌కతా సీల్దా కోర్టు సీబీఐతో కూడా విభేదించింది.



# చిన్మయ్ కృష్ణ దాస్‌కు మరోసారి నిరాశ

## హైకోర్టులో విచారణకు రాని బెయిల్ పిటిషన్



ఢాకా,జనవరి20: బంగ్లాదేశ్ జాతీయ జెండాను అవమానించారంటూ 'దేశద్రోహం' ఆరోపణల కేసును ఎదుర్కొంటున్న 'బంగ్లాదేశ్ సమ్మిళిత్ సనాతని జాగరణ్ జోతె' ప్రతినిధి చిన్మయ్ కృష్ణ దాస్ కు మరోసారి నిరాశ ఎదురైంది. బెయిలు కోరుతూ ఆయన హైకోర్టులో దాఖలు చేసిన పిటిషన్ సోమవారం నాడు విచారణకు రాలేదు. వచ్చే వారం విచారణకు వచ్చే అవకాశం ఉందని ఆయన తరఫు న్యాయవాది తెలిపారు. చిన్మయ్ బెయిలు పిటిషన్‌ను చిట్టగాంగ్‌లోని దిగువ కోర్టు జనవరి 2న తోసిపుచ్చింది. దీనిపై ఆయన హైకోర్టును ఆశ్రయించారు. కాగా, చిన్మయ్ కృష్ణ దాస్‌కు బెయిలు మంజూరు చేయాలని కోరుతూ జనవరి 12న హైకోర్టులో పిటిషన్ వేశామని, 20న విచారణకు రావాల్సి ఉందని ఆయన తరఫు న్యాయవాది చెప్పారు. అయితే, పెండింగ్ కేసులను సీరియల్ ప్రకారం కోర్టు విచారణ జరుపుతుందని, ఆ ప్రకారం వచ్చే వారం కేసు విచారణకు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ఇలాంటి కేసులను ఆది, సోమవారాల్లో మాత్రమే హైకోర్టు విచారణ జరుపుతుందని చెప్పారు. ఇస్కాన్' మాజీ ప్రచారకర్తగా ఉన్న చిన్మయ్ దాస్‌ను గత ఏడాది నవంబర్ 25న ఢాకాలోని హజ్రత్ అంతర్జాతీయ విమానాశ్రయంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ మరుసటి రోజు కోర్టు ముందు హాజరుపరిచారు. బంగ్లాదేశ్ జాతీయ జెండాను అగౌరవపరిచారంటూ చిన్మయ్‌పై దేశద్రోహం కేసు నమోదు కావడంతో ఆయనకు బెయిల్ ఇచ్చేందుకు కోర్టు నిరాకరించింది. జైలుకు పంపుతూ ఆదేశాలిచ్చింది. దీంతో కోర్టు వెలువల ఉద్రిత్త పరిస్థితులు నెలకొన్నాయి. ఆయనను విడిచిపెట్టాలంటూ హిందూ అనుకూల వాదులు, ఆయన అనుయాయులు ఆందోళనకు దిగారు. దీంతో వారికి, పోలీసులకు మధ్య ఘర్షణ నెలకొంది. చిన్మయ్ అరెస్టుకు వ్యతిరేకంగా ఢాకా, ఇతర ప్రాంతాల్లో నిరసనలు వెల్లువెత్తాయి.

# ఎపిని అభివృద్ధి బాట పట్టిస్తున్న బాబు

## కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

### తదుపరి సిఎం లోకేశ్ అంటూ మంత్రి భరత్ వ్యాఖ్యలు

జ్యూరిచ్,జనవరి20: సీఎం చంద్రబాబు ఆంధ్రప్రదేశ్‌ను అభివృద్ధి బాట పట్టిస్తున్నారని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. జ్యూరిచ్‌లో పారిశ్రామికవేత్తలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలుగువాళ్లు సాధించలేనిది ఏమీ లేదన్నారు. ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లు కనిపిస్తారని.. తెలుగువాళ్లు ఏ దేశంలోనైనా.. ఎక్కడైనా రాణించగలరన్నారు. ఎక్కడికి వెళ్లినా తెలుగువాళ్లను కలవాలనేదే చంద్రబాబు విధానమని.. అన్ని రంగాల్లో చంద్రబాబే తమకు స్ఫూర్తి అని వెల్లడించారు. '201924 మధ్య తెలుగు ప్రజలు ఎన్నో కష్టాలు పడ్డారు. భవిష్యత్ అంధకారం అనుకునే సమయంలో తెలుగు ప్రజలంతా ఐకమత్యంతో ఊహించని విధంగా ఎన్నికల ఫలితాలు చూపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఏపీ ప్రజల్లో నమ్మకం కలిగింది. దేశం, ప్రపంచంలో ఏ ప్రముఖ కంపెనీని చూసినా తెలుగువారే కీలక భూమిక పోషిస్తున్నారు. డెన్మార్క్, బెల్జియం నుంచి నేరుగా ఏపీకి విమాన సర్వీసులు నడిచేలా కనెక్టివిటీ పెంచేందుకు ప్రణాళికలు చేస్తున్నాం' అని అన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు లాంటి దార్శనిక నేత చేతుల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తు సురక్షితంగా ఉందని ఏపీ పరిశ్రమల శాఖ మంత్రి టీజీ భరత్ అన్నారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో ఏపీ కేబినెట్ పటిష్ఠంగా ఉందన్నారు. రిలయన్స్, ఎన్టీపీసీ, టాటా లాంటి పెద్ద సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చాయన్నారు. ఏపీకి సీబీఎన్ అనే బ్రాండ్ ఉందని.. ఆ బ్రాండే రాష్ట్రానికి పెట్టుబడులను తీసుకొస్తోందని చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టేందుకు అన్ని సానుకూల పరిస్థితులున్నాయని మంత్రి భరత్ అన్నారు. లోకేశ్ తమ భవిష్యత్ నేత అని, ఇందులో ఎవరికీ ఎలాంటి అనుమానాలు లేవన్నారు. లోకేశ్ ఉన్నత విద్యావంతుడే కాక, తండ్రి తరవాత అంతటి విజన్ ఉన్న నేత అన్నారు.

# తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు

## క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చా -ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు

అమరావతి,జనవరి20: తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు...అందుకే వాస్తవాలన్నీ క్రమశిక్షణా కమిటీకి వివరాలు ఇచ్చానని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు అన్నారు. ఈనెల 11న జరిగిన ఘటనపై తెదేపా క్రమశిక్షణ కమిటీ సభ్యులకు నేరుగా, రాతపూర్వకంగా తన వివరణ ఇచ్చానని తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తెలిపారు. క్రమశిక్షణ కమిటీ ఎదుట హాజరైన అనంతరం మీడియాతో ఆయన మాట్లాడారు. 'సోషల్ మీడియాలో వచ్చేది వేరు.. జరిగిన వాస్తవం వేరు. కంచె తొలగింపు ఘటన యాదృచ్ఛికంగా జరిగింది. కంచె ఉన్న విషయం అక్కడికి వెళ్లే వరకు తెలియదు. నాపై ఫిర్యాదు చేసిన వాళ్లే ఇవాళ నాతో కలిసి పనిచేస్తున్నారు. పార్టీ కోసం పనిచేసే వాళ్లను ఎవరూ దూరం పెట్టరు. తిరువూరు ప్రజలకు వాస్తవాలన్నీ తెలుసు' అని కొలికపూడి అన్నారు. ఈ నెల 11న కొలికపూడి.. ఎ.కొండూరు మండలం గోపాలపురంలోని తెదేపా గ్రామ కార్యదర్శి భూక్యా రాంబాబు ఇంటికి వెళ్లారు. ఆ గ్రామంలో రాంబాబుకి, ఆయనకు వరుసకు సోదరుడయ్యే... వైకాపా నాయకుడు భూక్యా కృష్ణకు ఎప్పటి నుంచో ఆస్తి తగాదా ఉంది. ఇటీవల గ్రామంలో సీసీ రోడ్డు వేశారు. ఆ రోడ్డు తన స్థలంలోనే వేశారని.. వివాదం తేలేవరకు రోడ్డుని ఎవరూ వినియోగించడానికి వీల్లేదని కృష్ణ దానిపై కంచె వేశారు. రాంబాబు ద్వారా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే.. ఆ రోడ్డు దగ్గరకు వెళ్లి కృష్ణ, ఆయన భార్య భూక్యా చంటిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే, ఆయన అనుచరులు తమ ఇంట్లోకి వచ్చి తన భర్తను, తనను కొట్టారంటూ... భూక్యా చంటి పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశారు. తెదేపాలోని మెజార్టీ వర్గాలు కూడా ఎమ్మెల్యే వ్యవహారశైలిపై అసంతృప్తితో ఉన్నాయి. దీంతో సోమవారం ఎమ్మెల్యేను క్రమశిక్షణ సంఘం ముందుకు పిలిపించారు. ఈ కమిటీలో సభ్యులుగా ఉన్న పార్టీ సీనియర్ నేత, ప్రభుత్వ సలహాదారు ఎంఏ షరీఫ్, మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి, పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య, ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణకు కొలికపూడి వివరణ ఇచ్చారు.

# శబరిమల అయ్యప్పస్వామి ఆలయం మూసివేత

శబరిమల,జనవరి20:: కేరళలోని శబరిమల అయ్యప్ప ఆలయంలో మండలపూజ, మకర విళక్కు వార్షిక పూజలు వైభవంగా ముగిశాయి. దీంతో సోమవారం ఉదయం ఆలయాన్ని మూసివేసినట్లు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు అధికారులు వెల్లడించారు. పందలం రాజకుటుంబ ప్రతినిధి త్రికేత్తనాల్ రాజరాజ వర్మ అయ్యప్ప దర్శనం చేసుకున్న తర్వాత సోమవారం ఉదయం 6.30 గంటలకు ఆలయాన్ని మూసివేశామని పేర్కొన్నారు. ఈ సీజన్‌లో 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప స్వామివారిని దర్శించుకున్నారని తెలిపారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. రెండు నెలల పాటు జరిగే మండల-మకర విళక్కు వార్షిక పూజల కోసం నవంబర్ 15న అయ్యప్ప ఆలయాన్ని పూజారులు తెరిచారు. మండల పూజ అనంతరం డిసెంబర్ 26న గుడిని మూసివేశారు. 41 రోజులపాటు సాగిన పూజల్లో లక్షలాది మంది భక్తులు పాల్గొన్నారు. నాలుగు రోజుల విరామం తర్వాత డిసెంబర్ 30న సాయంత్రం 4 గంటలకు మళ్లీ ఆలయాన్ని తెరిచారు. ఈ సీజన్‌లో అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. రోజుకు లక్షలాది మంది భక్తులు అయ్యప్పను దర్శించుకున్నారు. మొత్తం 53 లక్షల మందికిపైగా భక్తులు అయ్యప్ప దర్శనం చేసుకున్నట్లు టీడీపీ తెలిపింది. సోమవారం ఉదయం 5 గంటలకు ఆలయాన్ని తెరిచి, తూర్పు మండపంలో గణపతి హోమం చేశామని. ఆ తర్వాత మేల్శాంతి అరుణ్ కుమార్ నంబూద్రి అయ్యప్ప విగ్రహానికి విభూతాభిషేకం నిర్వహించి, దానిని రుద్రాక్షలతో అలంకరించారని వెల్లడించారు. 'హరివరాసనం' పారాయణం తర్వాత మేల్శాంతి ఆలయ దీపాలను ఆర్పి గర్భగుడిని అధికారికంగా మూసివేశామని చెప్పారు. అనంతరం ఆలయ తాళాలను రాజకుటుంబ సభ్యుడికి అప్పగించామని తెలిపారు.

# ఇండియాలో ఇన్ని దీవులు ఉన్నాయా?



మనకు దీవులు అనగానే విదేశాలు, విదేశాల్లోని ఐలాండ్స్ గుర్తొస్తుంటాయి. చాలా మంది మాల్దీవులు, మరో దేశం అంటూ దీవుల్లో పర్యటించేందుకు వెళుతూ ఉంటారు. మరి మన దేశంలోనూ పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి తెలుసా? ఈ మధ్య ఫేమస్ అయిన లక్ష దీవుల గురించి చాలా మందికి తెలిసి ఉంటుంది. కానీ తెలియని దీవులు మరెన్నో ఉన్నాయి.

**మూడు సముద్ర ప్రాంతాల్లో కలిపి...**

మన దేశం చుట్టూ ఆవరించి ఉన్న బంగాళాఖాతం, హిందూ మహా సముద్రం, అరేబియా సముద్ర ప్రాంతాల్లో కలిపి... మన దేశానికి మొత్తం 1,382 దీవులు ఉన్నాయి. ఇవన్నీ ఓ మోస్తరు పరిమాణంలో ఉన్నవే. బాగా చిన్నగా ఉండే దీవులు మరెన్నో ఉన్నాయి. ముఖ్యంగా అరేబియా సముద్రంలోని లక్ష దీవులు, బంగాళాఖాతంలోని అండమాన్%-%నికోబార్ దీవులు పేరెన్నికగన్నాయి.

**అటు ప్రకృతి... ఇటు సౌకర్యం**

అండమాన్ నికోబార్ దీవులు విభిన్న పర్యావరణ వ్యవస్థలకు, ప్రకృతి సౌందర్యానికి నిలయం. ఈ గ్రూప్ లో 572 దీవులు ఉన్నాయి. అందులో 38 దీవుల్లో మాత్రమే మనుషుల సంచారం ఉంది. మరికొన్నింటిలో పురాతన ఆదిమ జాతి వాళ్లు నివసిస్తున్నారు. మిగతావన్నీ మానవ సంచారం ఏ మాత్రం లేనివే. అండమాన్, నికోబార్ దీవుల్లో కొన్నింటిలో మాత్రమే సరిపడా సదుపాయాలు ఉన్నాయి.

మరోవైపు లక్షదీవులు పగడపు దిబ్బలు, అద్భుతమైన బీచ్ లు, సముద్ర వింతలకు నెలవు. వీటిలో పర్యాటకులకు అవసరమైన సదుపాయాలు ఎన్నో ఉన్నాయి. ఇది మొత్తంగా 36 దీవుల సముదాయం.

**సముద్ర తీరం వెంట దీవులతో...**

భారత దేశానికి ఉన్న సముద్ర తీరం పొడవునా భూభాగానికి సమీపంలో పెద్ద సంఖ్యలో దీవులు ఉన్నాయి. అందులో చాలా వరకు పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చెందాయి. పశ్చిమాన గుజరాత్ నుంచి మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ వరకు రాష్ట్రాల తీరం వెంట పదుల కొద్దీ దీవులు ఉన్నాయి. ఇవి కాకుండా నదుల మధ్య, భారీ నీటి వనరుల మధ్య ఉన్న దీవులు అదనం.

# ఆప్‌కు కాంగ్రెస్ టెన్షన్






**న్యూఢిల్లీ :** ఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది.ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలను త్రిముఖ పోటీగా మార్చడానికి కాంగ్రెస్ అన్ని ప్రయత్నాలను చేసింది. ఒక వైపు పార్టీ ఎన్నికల యుద్ధంలో అన్ని పెద్ద లీడర్లను నిలబెట్టింది. పార్టీ పెద్దలు కూడా ప్రచారంలో జోరుగా పాల్గొంటున్నారు. గత కొన్నాళ్లుగా కోల్పోయిన ఓటు బ్యాంకును తిరిగి పొందడానికి కాంగ్రెస్ శతవిధాలా ప్రయత్నిస్తోంది. 2013 కి ముందు కాంగ్రెస్ కు ఉన్న ఓటు బ్యాంకును ఆమ్ ఆద్మీ పార్టీ కైవసం చేసుకుంది కాంగ్రెస్ ఇప్పుడు స్ట్రాంగ్ గా రీఎంట్రీ ఇస్తే.. అది అరవింద్ కేజ్రీవాల్ ఆమ్ ఆద్మీ పార్టీకి హాని కలిగించవచ్చు. ఈ వాదనలతో పాటు రాజకీయ వర్గాల్లో రెండు ప్రశ్నలు ఉన్నాయి. మొదటిది, కాంగ్రెస్ తన కోల్పోయిన మద్దతును తిరిగి పొందగలదా.. రెండవది, ఆప్‌ను ఇబ్బందుల్లో పడేయాలంటే కాంగ్రెస్ ఎన్ని ఓట్లను దక్కించుకోవాల్సి ఉంటుందిఢిల్లీలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ఆమ్ ఆద్మీ పార్టీని కాంగ్రెస్ ప్రకటించింది. కాంగ్రెస్ వ్యూహం అంతా ఆప్ బలమైన ఫ్రంట్ చుట్టూ కేంద్రీకృతమై ఉంది. ఢిల్లీలో బలమైన అభ్యర్థులను నిలబెట్టడంతో పాటు, కాంగ్రెస్ దళిత, ముస్లిం ఫార్ములాపై ముందుకు సాగుతోంది. ఆప్‌లోని ముగ్గురు అగ్ర నాయకులను ఎదుర్కొనేందుకు కాంగ్రెస్ కూడా ఒక వ్యూహాన్ని రూపొందించింది. ఇది కాకుండా, పార్టీకి చెందిన ముగ్గురు పెద్ద నాయకులు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ ఎన్నికల ప్రచారంలోకి దూకనున్నారు. న్యూఢిల్లీ స్థానంలో అరవింద్ కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా రాహుల్ గాంధీ స్వయంగా ప్రచారం చేస్తారు. రాహుల్ గాంధీ కూడా 3 రోజుల పాటు ఢిల్లీలో పర్యటించనున్నారు. దీని ద్వారా కాంగ్రెస్ దాదాపు 20 సీట్లను గెలుచుకోవాలని చూస్తోంది.ఢిల్లీలో కాంగ్రెస్ కు ఎన్ని ఓట్లు వస్తాయి. అది ఆప్ పనితీరుపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుందా అనేది పెద్ద ప్రశ్న. దీన్ని 3 పాయింట్లలో అర్థం చేసుకుందాం?

1. ఢిల్లీలో బిజెపికి వచ్చిన ఓట్లు

ఈ డీలిమిటేషన్‌తోనే 2008 ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 57 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో భారతీయ జనతా పార్టీకి 22.4 లక్షల ఓట్లు వచ్చాయి. శాతం పరంగా చూస్తే, ఈ ఎన్నికల్లో బిజెపికి 36.34 శాతం ఓట్లు వచ్చాయి. 2013లో ఢిల్లీలో దాదాపు 78 లక్షల ఓట్లు పోలయ్యాయి. ఈ ఎన్నికల్లో బిజెపికి 33.3 శాతం ఓట్లు వచ్చాయి. సంఖ్యాపరంగా చూస్తే, బిజెపికి దాదాపు 26 లక్షల ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో బీజేపీ 31 స్థానాలు గెలుచుకుంది. ఇది 2008లో 23 కంటే 8 ఎక్కువ. 2015లో బిజెపి(ఃఏఖ) సీట్లు 31 నుండి 3కి తగ్గాయి.. కానీ బిజెపి ఓట్లలో పెద్దగా తగ్గుదల లేదు. 2015లో దాదాపు 85 లక్షల ఓట్లు పోలయ్యాయి. అందులో బిజెపికి 32 శాతం అంటే 29 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో బిజెపి సీట్లు 3 నుండి 8కి పెరిగాయి. ఈ ఎన్నికల్లో దాదాపు 90 లక్షల ఓట్లు పోలయ్యాయి. బిజెపి కూటమికి 37 వేల ఓట్లు వచ్చాయి. గత 4 ఎన్నికల ట్రాక్ రికార్డ్‌ను పరిశీలిస్తే, బిజెపి ఓట్ల సంఖ్యలో పెద్దగా మార్పు రాలేదు. పైగా బీజేపీ ఓట్ల సంఖ్య పెరిగింది.

2. ఆప్, కాంగ్రెస్ పొందిన ఓట్లు

2013లో ఆమ్ ఆద్మీ పార్టీ 28 సీట్లు గెలుచుకుంది. ఈ ఎన్నికల్లో ఆప్ దాదాపు 23 లక్షల ఓట్లను సాధించింది. 8 సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్ కు 19 లక్షల ఓట్లు వచ్చాయి. 2008లో కాంగ్రెస్ కు 24 లక్షల ఓట్లు వచ్చాయి. 2015 ఎన్నికల్లో ఆప్ సీట్లు 28 నుంచి 67కి పెరిగాయి. కాంగ్రెస్ సీట్లు 8 నుండి సున్నాకి తగ్గాయి. ఈ ఎన్నికల్లో ఆప్ కు 48.7 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ కు 8.5 లక్షల ఓట్లు వచ్చాయి. 2020లో ఆప్ సీట్లు 67 నుండి 62కి తగ్గాయి. అయితే, కాంగ్రెస్ సున్నా సీట్లు వచ్చినా ఎటువంటి తేడా రాలేదు. 2020లో కాంగ్రెస్‌కు 2 లక్షల ఓట్లు రాగా, ఆప్‌కు 49 లక్షల ఓట్లు వచ్చాయి. గత 3 ఎన్నికల డేటాను మనం పరిశీలిస్తే, కాంగ్రెస్ ఓట్లు సులభంగా ఆప్ వైపు మళ్లాయి.

3. అందరి దృష్టి ఈసారి ఎన్నికల మీదే

ఎన్నికల సంఘం ప్రకారం.. ఈసారి ఢిల్లీలో మొత్తం 1.5 కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వారు ఫిబ్రవరి 5న ఎమ్మెల్యేలను, ప్రభుత్వాన్ని ఎన్నుకోవడానికి ఓటు వేస్తారు. ఈ ఎన్నికల్లో ఢిల్లీలో దాదాపు కోటి ఓట్లు పోలవుతాయని నిపుణులు భావిస్తున్నారు. ఓట్ల శాతం దాదాపు 70 ఉండవచ్చు. కాంగ్రెస్ 10 లక్షలకు పైగా ఓట్లను పొందడంలో విజయవంతమైతే, ఎన్నికల్లో ఆప్ కష్టాలు పెరుగుతాయి. 2020లో ఆప్, బిజెపి ఓట్ల మధ్య అంతరం 12 లక్షలు. 2025 ఎన్నికల యుద్ధంలో ఈ అంతరాన్ని తగ్గించడానికి బిజెపి కూడా బలమైన ఫ్రంట్‌ను ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ 2013లో లాగా 19 లక్షల ఓట్లు పొందగలిగితేనే, అది ఆప్ రాజకీయ ఆరోగ్యంపై ఏదైనా ప్రభావం చూపుతుంది, లేకుంటే కాంగ్రెస్ ఢిల్లీలో ఓటు కొట్టే పార్టీగా మిగిలిపోతుంది. శాతం పరంగా చూస్తే, ఇది దాదాపు 10-12 శాతం ఉంటుంది. ప్రస్తుతం ఢిల్లీలో కాంగ్రెస్ కు 4 శాతం ఓట్లు ఉన్నాయి.

# కార్యదర్శి కోసం ముగ్గురు కామేడ్స్ పోటీ



**నల్గొండ :** రాష్ట్ర పార్టీ కార్యదర్శి కోసం..సీపీఎం పార్టీలో తీవ్ర పోటీ నెలకొంది. వరుసగా మూడు టర్మ్‌లుగా రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్నారు తమ్మినేని వీరభద్రం. పార్టీ నిబంధనల ప్రకారం ఆయనకు మరోసారి కార్యదర్శి అయ్యే అవకాశం లేదు. దీంతో పార్టీలో చాలామంది నేతలు రాష్ట్ర కార్యదర్శి సీటుపై కన్నేశారు. దీంతో ఈసారి సీపీఎం పార్టీ రథసారథి ఎవరనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఎప్పుడూ లేని విధంగా జిల్లా కార్యదర్శుల ఎన్నిక కూడా రసవత్తరంగా సాగింది. దీంతో సీపీఎం స్టేట్ సెక్రటరీ రేసు మరింత ఉత్కంఠ రేపుతోంది.త్వరలో సీపీఎం తెలంగాణ రాష్ట్ర మహాసభలు సంగారెడ్డిలో జరగనున్నాయి. రాష్ట్ర మహాసభల చివరిరోజు రాష్ట్ర కొత్త సారథిని ఎన్నుకుంటారు. ప్రతి మూడేళ్లకోసారి సీపీఎం రాష్ట్ర మహాసభలు నిర్వహిస్తారు. ఆ సభల ద్వారానే రాష్ట్ర కార్యదర్శిని పార్టీ ప్రతినిధులు ఎన్నుకుంటారు. ఒక వ్యక్తి పార్టీ కార్యదర్శి పదవికి మూడు టర్మ్‌ల కంటే ఎక్కువ కాలం ఉండకూడదనే రూల్ సీపీఎం పార్టీ ఉంది.గ్రామ కార్యదర్శి నుంచి జాతీయ కార్యదర్శి వరకు మూడుసార్లు మాత్రమే కార్యదర్శి పదవిలో ఉండాలి. ప్రస్తుతం తెలంగాణ సీపీఎం రాష్ట్ర కార్యదర్శిగా తమ్మినేని వీరభద్రం ఉన్నారు. పార్టీ నియమం ప్రకారం తమ్మినేని టర్మ్ ముగియడంతో రాష్ట్ర కార్యదర్శి ఎవరు అవుతారనే ఉత్కంఠ రాజకీయ వర్గాల్లో నెలకొంది.తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల తర్వాత రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అనారోగ్యానికి గురి అయ్యారు. అప్పటి నుంచి ఇంచార్జ్ రాష్ట్ర కార్యదర్శిగా ఎస్.వీరయ్య పార్టీ కార్యాలయ బాధ్యతలు చూస్తున్నారు. కొత్త కార్యదర్శి రేసులో పార్టీ సీనియర్ నేతలు ఎస్.వీరయ్య, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, ఖమ్మం జిల్లాకు చెందిన పోతినేని సుదర్శన్ పోటీ పడుతున్నారు. ఈసారి రాష్ట్ర కార్యదర్శి పదవి పై ఖమ్మం, నల్గొండ జిల్లా నాయకులు ఆశలు పెట్టుకున్నారు.ముఖ్యంగా నల్గొండ జిల్లా నేతలు ఈసారి తమకు అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తులు చేస్తున్నారట. పార్టీ నిర్మాణంలో తమ జిల్లా పాత్ర ఉందని పార్టీ పదవుల్లో తమకు అన్యాయం జరుగుతోందని, ఈసారి చాన్స్ ఇవ్వాలని పట్టుబడుతున్నారట. అయితే ఈ సారి జిల్లా కార్యదర్శుల ఎన్నిక రసవత్తరంగా సాగింది చాలా జిల్లాల్లో జిల్లా కార్యదర్శి ఎన్నిక కోసం ఓటింగ్ వరకు వెళ్లింది. మరి రాష్ట్ర కార్యదర్శి ఎన్నిక కూడా ఏకగ్రీవ అవుతుందా.? లేక ఇద్దరు ముగ్గురు నేతలు పోటీ ఉంటే ఓటింగ్ జరుగుతందా అనేది ఆసక్తికరంగా మారింది. సీపీఎం రాష్ట్ర కార్యదర్శి పదవి ఎవరికి దక్కబోతుందనేది చూడాలి మరి.

## మహాకుంభ్‌లో మళ్లీ మంటలు



**ప్రయాగ్‌రాజ్:** మహాకుంభ్ మేళాలో మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. సెక్టార్ 16లోని కిన్నర్ అఖారా క్యాంపులో సోమవారంనాడు మంటలు చెలరేగాయి. అయితే వెంటనే ఆ మంటలను ఆర్పివేయడంతో ఎలాంటి ప్రమాదం జరగలేదు. దీనికి ముందు రోజే ఆదివారంనాడు మహాకుంభ్‌మేళాలోని సెక్టార్ 19లో భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పలు సిలెండర్లు పేలడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగి 18 టెంట్లు అగ్నికి ఆహుతయ్యాయి. అయితే ఎలాంటి ప్రాణనష్టం చోటుచేసుకోలేదు. కాగా, సోమవారం మరోసారి అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఉదయం 9.30 గంటల ప్రాంతంలో కిన్నర్ అఖారా క్యాంప్ నుంచి పొగలు రావడంతో అన్న క్షేత్ర ఫైర్ స్టేషన్ వద్దనున్న సిబ్బంది వెంటనే గమనించి కంట్రోల్ రూమ్‌కు సమాచారం ఇచ్చారు. దీంతో అగ్నిమాపక శకటాలలతో పాటు పెట్రోలింగ్ సిబ్బంది క్షణాల్లో అక్కడకు చేరుకున్నారు. అయితే అప్పటికే అక్కడున్న కొందరు నీళ్లు, ఇసుక చల్లి మంటలను ఆర్పేశారు. శ్రీ హరి దివ్య సాధనా పీఠ్ క్యాంపు వద్ద ఒక చిన్న టెంట్ మంటల్లో చిక్కుకుందని, అయితే ఎలాంటి ప్రాణనష్టం జరగలేదని అధికారులు తెలిపారు.

## కోర్టు తీర్పు పట్ల సంతృప్తి చెందలేదు.. సంజయ్‌కు జైలు శిక్షపై మమతా బెనర్జీ స్పందన

**కోల్‌కతా:** దేశవ్యాప్తంగా సంచలనం రేపిన కోల్‌కతాలోని ఆర్జీ కర్ హత్యాచారం కేసులో దోషి సంజయ్ రాయ్‌కు సీబీఐ కోర్టు జీవిత ఖైదు విధించింది. సీఎం మమతా బెనర్జీ దీనిపై స్పందించారు. సంజయ్ రాయ్‌కు కోర్టు విధించిన శిక్ష పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. సోమవారం మీడియాతో ఆమె మాట్లాడారు. 'నేను సంతృప్తి చెందలేదు. మనమంతా మరణశిక్షను డిమాండ్ చేశాం. కానీ కోర్టు మరణించే వరకు జీవిత ఖైదు విధించింది' అని అన్నారు. కాగా, గత ఏడాది ఆగస్ట్ 9న ఆర్జీ కర్ ఆసుపత్రిలో రాత్రి విధుల్లో ఉన్న జూనియర్ వైద్యురాలిపై జరిగిన హత్యాచారం కేసు దర్యాప్తును కోల్‌కతా పోలీసుల నుంచి బలవంతంగా తీసుకున్నారని మమతా బెనర్జీ ఆరోపించారు. ఒకవేళ కోల్‌కతా పోలీసులు ఈ కేసు దర్యాప్తును కొనసాగించి ఉంటే నిందితుడికి మరణశిక్ష నిర్ధారించేవారని అన్నారు. మరోవైపు సీబీఐ దర్యాప్తును మమతా బెనర్జీ ప్రశ్నించారు. 'వారు (సీబీఐ) దర్యాప్తు ఎలా నిర్వహించారో మాకు తెలియదు. రాష్ట్ర పోలీసులు దర్యాప్తు చేసిన ఇలాంటి అనేక కేసుల్లో మరణశిక్ష విధించారు. ఈ శిక్ష పట్ల నేను సంతృప్తి చెందలేదు. మరణశిక్షను డిమాండ్ చేస్తున్నాం. మాకు న్యాయం కావాలి' అని అన్నారు.

## సుప్రీంకోర్టులో రాహుల్‌కు బిగ్ రిలీఫ్



**న్యూఢిల్లీ:** కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీకి సుప్రీంకోర్టులో ఊరట లభించింది. ఎన్నికల ర్యాలీలో కేంద్ర హోం మంత్రి అమిత్‌షాపై రాహుల్ అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారంటూ గతంలో దాఖలైన పరువునష్టం కేసులో ట్రయిల్ కోర్టు విచాచరణపై సుప్రీంకోర్టు సోమవారంనాడు స్టే విధించింది. రాహుల్ గాంధీ 2019లో జారా?ండ్‌లోని చైబాస నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటూ అమిత్‌షా "మర్డరర్"గా పేర్కొన్నారని ఆరోపిస్తూ బీజేపీ కార్యకర్త నవీన్ ఝా ఈ పరువునష్టం కేసు వేశారు. రాహుల్ వ్యాఖ్యలు అమిత్‌షా గౌరవానికి భంగం కలిగించేలా ఉన్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. తొలుత ట్రయిల్ కోర్టులో దీనిపై విచారణ జరుగగా, దానిని కొట్టివేయాలని జారా?ండ్ హైకోర్టును రాహుల్ కోరారు. అయితే ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చడంతో దానిని సవాలు చేస్తూ సుప్రీంకోర్టును రాహుల్ ఆశ్రయించారు. ఈ నేపథ్యంలో న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, సందీప్ మెహతాతో కూడిన సుప్రీం ధర్మాసనం ట్రయిల్ కోర్ట్ విచారణపై స్టే విధించింది. రాహుల్ అప్పీల్‌పై సమాధానం తెలియజేయాలని జారా?ండ్ ప్రభుత్వానికి, నవీన్ ఝాకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. రాహుల్ తరఫున సీనియర్ న్యాయవాది, కాంగ్రెస్ నేత అభిషేక్ మను సింఘ్వి వాదనలు వినిపించారు. బాధిత వ్యక్తి మాత్రమే పరువునష్టం కేసు వేయాలని, ప్రాక్సీ పార్టీ ద్వారా ఫిర్యాదు చేయలేమని గతంలో న్యాయస్థానాలు అనేక తీర్పులు ఇచ్చాయని ధర్మాసనం దృష్టికి తెచ్చారు.

## ట్రంప్ ప్రమాణంలో హౌడీ మోడీ ట్రూప్

**న్యూయార్క్ :** అధ్యక్షుడిగా ఎన్నికైన డొనాల్డ్ ట్రంప్..మంగళవారం రెండోసారి ప్రమాణ స్వీకారం చేయనున్న సంగతి తెలిసిందే. అధ్యక్ష ప్రారంభోత్సవం కార్యక్రమంలో క్యాపిటల్ హిల్ వెస్ట్ ఫ్రంట్ నుంచి వైట్ హౌస్ వరకు ఇనాగరేషన్ పరేడ్ జరగనుంది. ఈసారి అమెరికాలో ప్రమాదకర స్థాయిలో వీస్తున్న శీతల ఉష్ణోగ్రతల కారణంగా వాషింగ్టన్ మెట్రోపై ఇండోర్ స్టేడియంలో ఈ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో టెక్సాస్‌కు చెందిన ఇండో-అమెరికన్ సంతతికి చెందిన 30 మంది పురుషులు, మహిళలు కలిగిన 'శివం ధోల్ టాషా గ్రూప్' ప్రదర్శన ఇవ్వనుంది. టెక్సాస్‌కు చెందిన పెర్కషన్ గ్రూప్ ఇది. దీనిని కోట్లాది మంది వీక్షించనున్నారు. అమెరికాలో హై-ఎనర్జీ భారతీయ సాంప్రదాయ డ్రమ్ బృందం ఇంత గొప్ప వేదికపై ప్రదర్శించడం ఇదే మొదటిసారి. శివమ్ ధోల్ తాషా పాఠక్ సాంప్రదాయ మతపరమైన కార్యక్రమాలకు అతీతంగా ప్రదర్శనలు ఇస్తుంది. దీంతో ప్రపంచ వ్యాప్తంగా పలు చోట్ల ఇది ఖ్యాతిని పొందింది. ధోల్ తాషా డైనమిక్ మ్యూజిక్‌ని ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను పరిచయం చేసింది. గతంలో ఆఫ్రికన్, జపనీస్ పెర్కషనిస్ట్‌లతో సహకారం, ఔఃం ? ఔఊఒ గేమ్‌ల కోసం హాఫ్‌టైమ్ షోలు, హౌడీ మోడీ ఈవెంట్, ఎఅఅ ు20 వరల్డ్ కప్ ప్రారంభ వేడుకలకు ప్రదర్శనలు ఇచ్చింది. భారత్ ? యుఎస్ మధ్య వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని అద్దంపట్టేలా 2019లో హ్యూస్టన్‌లో జరిగిన హౌడీ మోడీ ఈవెంట్‌లో ఈ బృందం కూడా ప్రదర్శన ఇచ్చింది. మోడీ, ట్రంప్‌లు అరేనాలోకి ప్రవేశించినప్పుడు ఈ బృందం అద్భుతమైన స్వాగతం పలికింది. ఇప్పుడు మళ్లీ ట్రంప్ ప్రమాణ స్వీకారానికి ఈ ట్రూప్‌కి ఆహ్వానం అందింది. శివమ్ ధోల్ తాషా గ్రూప్ సభ్యులు తెల్లటి కుర్తాలు, పసుపు రంగు నెహ్రూ జాకెట్లు, సాఫాలు (తలపాగాలు) ధరించి వివిధ డ్రమ్ములతో ప్రదర్శన ఇవ్వనున్నారు. ఈ రోజు జరిగే పరేడ్‌లో.. బూ ఆర్మీ, మెరైన్స్, నేవీ, ఎయిర్‌ఫోర్స్, బూ కోస్ట్ గార్డ్ ప్లాటూన్‌ల వెనుక నడుస్తూ ఈ బృందం ప్రదర్శనలు ఇవ్వనుంది. ఇది ప్రధాన ప్రారంభోత్సవం తర్వాత ప్రారంభమవుతుంది.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక






# భారీ అంచనాలు పెంచుతున్న తండేల్

టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగచైతన్య -సాయిపల్లవి కాంబోలో సినిమా వస్తుందంటే క్రేజ్ ఎలా ఉంటుందో తెలిసిందే. ఇప్పటికే లవ్ స్టోరీతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన ఈ స్టార్ యాక్టర్లు ప్రస్తుతం తండేల్‌లో నటిస్తున్నారు. రొమాంటిక్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ చిత్రం చందూ మొండేటి డైరెక్షన్‌లో తెరకెక్కుతోంది. ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 7న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. ఈ మూవీ తెలుగు, తమిళం, హిందీ భాషల్లో విడుదల కానుంది. అయితే తాజాగా మరో క్రేజీ నిర్ణయాన్ని తీసుకున్నారన్న వార్త ఒకటి నెట్టింట హల్ చల్ చేస్తోంది. తండేల్ మలయాళం వెర్షన్‌ను రిలీజ్ చేయాలని ప్లాన్ చేస్తుండగా.. త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన కూడా ఉండబోతుందట. సాయిపల్లవికి మలయాళంలో సూపర్ క్రేజ్ ఉంటుందని తెలిసిందే. ఒకవేళ ఇదే నిజమైతే తండేల్ సినిమాకు మాలీవుడ్ బాక్సాఫీస్ వద్ద వసూళ్లు పెరుగుతాయనడంలో ఎలాంటి సందేహం లేదు. తండేల్ నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన బుజ్జి తల్లి సాంగ్‌కు మంచి స్పందన వస్తోంది. 2018లో గుజరాత్ జరిగిన వాస్తవ ఘటనల ఆధారంగా వస్తోన్న తండేల్ చిత్రాన్ని గీతాఆర్ట్స్‌పై అల్లు అరవింద్ సమర్పణలో బన్నీవాసు నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. తండేల్ నాగచైతన్య-చందూ మొండేటి కాంబోలో రాబోతున్న మూడో సినిమా కావడంతో ఈ ప్రాజెక్టుపై అంచనాలు భారీగానే ఉన్నాయి.

# ఆకట్టుకుంటోన్న 'భైరవం' టీజర్

టాలీవుడ్ యంగ్ హీరోలు మంచు మనోజ్, బెల్లంకొండ సాయి శ్రీనివాస్, నారా రోహిత్ కీలక పాత్రల్లో విజయ్ కనకమేడల దర్శకత్వం వహిస్తున్నచిత్రం 'భైరవం'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను మేకర్స్ విడుదల చేశారు. టీజర్‌లో మనోజ్, రోహిత్, శ్రీనివాస్ ముగ్గురి హైవోల్టేజీ యాక్షన్ సీన్స్‌తో అదరగొట్టారు.

వారాహి గుడి, ఒక ఊరు నేపథ్యంలో యాక్షన్, ఫ్యామిలీ ఎంటర్టైనర్‌గా ఈ సినిమా ఉండబోతుందని టీజర్ చూస్తుంటే అర్థమవుతోంది. ఇక ఈ ముగ్గురు హీరోల పక్కన దివ్య పిళ్ళై, అదితి శంకర్, ఆనంది కథానాయికలుగా నటించారు. అలాగే జయసుధ, ప్రియమణి కీలక పాత్రలో కనిపించనున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ నిర్మించిన ఈ చిత్రానికి శ్రీ చరణ్ పాకాల సంగీతం అందించారు.




# శివుడి పాత్రలో అక్షయ్‌కుమార్ ఆకట్టుకుంటున్న కన్నప్ప లుక్

ఫ్యామిలీ గొడవలతో సతమవుతున్న మంచు ఫ్యామిలీ.. మరోవైపు తమ కలల ప్రాజెక్ట్ కన్నప్పను పూర్తి చేసే పనిలో పడింది. మంచు కుటుంబం నుంచి వస్తున్న మోస్ట్ ప్రెస్టీజియస్ ప్రాజెక్ట్ కన్నప్ప. దాదాపు రూ.100 కోట్ల బడ్జెట్‌తో వస్తున్న ఈ సినిమాను కలెక్షన్ కింగ్ మంచు మోహన్ బాబు నిర్మిస్తుండగా.. మంచు విష్ణు కథానాయకుడిగా నటిస్తున్నాడు. హిస్టారికల్ కం మైథాలజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్‌తో పాటు బాలీవుడ్, కోలీవుడ్ అగ్ర తారలు నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ చిత్రానికి మహాభారతం సీరియల్ ఫేమ్ ముఖేష్‌కుమార్ సింగ్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ మూవీ నుంచి మంచు మోహన్ బాబు, మంచు విష్ణులతో పాటు పలువురు అగ్ర కథానాయకుల ఫస్ట్ లుక్‌లను పంచుకున్న చిత్రబృందం తాజాగా ఈ సినిమా నుంచి బాలీవుడ్ నటుడు అక్షయ్ కుమార్ ఫస్ట్ లుక్‌ని విడుదల చేసింది. ఈ సినిమాలో అక్షయ్ కుమార్ పరమేశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నట్లు ప్రకటించింది. ముల్లోకాలు ఏలే పరమేశ్వరుడు భక్తికి మాత్రం దాసుడు అంటూ అక్షయ్ శివుడి రూపంలో ఉన్న అక్షయ్ ఫస్ట్ లుక్‌ని పంచుకుంది.




# టాలీవుడ్‌లో విషాదం.. విజయ రంగరాజు మృతి



**తెలుగు సినీ పరిశ్రమలో విషాదం చోటు చేసుకుంది.** ప్రముఖ నటుడు విజయ రంగరాజు మృతి చెందారు. కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన చెన్నైలోని ఓ ప్రయివేట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. అకస్మాత్తుగా ఆయనకు గుండెపోటు రావడంతో రంగరాజు మరణించినట్లు సమాచారం. ఇక రంగరాజు మరణవార్త తెలుసుకున్న పలువురు సినీ ప్రముఖులు ఆయనకు సంతాపం ప్రకటిస్తున్నారు. విజయ రంగరాజు అసలు పేరు రాజ్ కుమార్. ఆయన చెన్నైలో రంగస్థల కళాకారునిగా అనేక నాటకాలలో నటించారు. ఆ తర్వాత సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చారు. బాపు దర్శకత్వంలో వచ్చిన 'సీతా కళ్యాణం' రంగరాజుకు నటుడిగా మొదటి సినిమా. అయితే అతడికి గుర్తింపు లభించింది మాత్రం బాలకృష్ణ హీరోగా వచ్చిన భైరవ ద్వీపం సినిమా ద్వారా. ఈ సినిమాలో అతడి నటనకు మంచి మర్కులు పడడమే కాకుండా సినిమాల్లో ఫుల్ బిజీగా మారిపోయాడు. నటుడిగా, ఫైట్ మాస్టర్‌గా, ఫైటర్‌గా, విలన్‌గా అన్ని భాషల్లో కలుపుకుని దాదాపు ఐదు వేలకు పైగా సినిమాల్లో ఆయన పనిచేశారు. గోపీచంద్ నటించిన 'యజ్ఞం' సినిమాలో ఆయన విలన్‌గా నటించడం అతడి కెరీర్‌లో టర్నింగ్ పాయింట్ అని పలు ఇంటర్వ్యూలలో ఆయన చెప్పుకోచ్చాడు.

# మీనాక్షికి ఫస్ట్ క్రష్ అతడే



సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్టు అందుకొని వరుస హిట్లతో ఇండస్ట్రీలో దూసుకుపోతున్న స్టార్ హీరోయిన్ మీనాక్షి చౌదరి. అయితే తను ఇండస్ట్రీలో ఎంట్రీ ఇచినప్పటి నుండి ఎవరో ఒక హీరోతో డేటింగ్ లో ఉందని, ఇంకో హీరోతో పెళ్లి అని ఎదో ఒక పుకార్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఇంతకీ మీనాక్షి లైఫ్ లో లవ్ ఉందా? ఆమెకు ఎవరంటే ఇష్టం? వీటిపై ఆమె ఏమన్నారు అంటే.. తనపై వస్తున్న రూమర్స్ ని ఖండిస్తూనే మీనాక్షి తన లవ్ లైఫ్ గురించి చెప్పేసింది. తాజాగా జరిగిన ఓ ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. " ప్రస్తుతం అయితే నా ఫోకస్ అంత సినిమాలపైనే ఉంది. స్కూల్ లేదా కాలేజీలో స్టూడెంట్స్ కు కచ్చితంగా టీచర్లపై క్రష్ ఉంటుంది. నాక్కూడా అలాంటిదే ఉంది. నేను 9వ తరగతి చదువుతున్నప్పుడు నా క్లాస్ లో ఓ టీచర్ అంటే చాలా ఇష్టం. టోటల్ క్లాస్ మొత్తం అతడ్ని ఇష్టపడేది. నాకైతే ఇంకా ఎక్కువ ఇష్టం. అదే నా ఫస్ట్ క్రష్ అండ్ లవ్." అంటూ తన ఫస్ట్ క్రష్ ని రివీల్ చేసింది. మాటలు కొనసాగిస్తూ.. " నాకు ఆ తర్వాత మళ్లీ ప్రేమలో పడేంత టైమ్ దొరకలేదు. మరీ ముఖ్యంగా మెడిసిన్ చదువు వల్ల ప్రేమకు పూర్తిగా దూరమయ్యాను. కాలేజీ లైఫ్ లో ఎలాంటి లవ్ లేదు. చదువుతోనే సరిపోయింది. పైగా మెడికల్ కాలేజీ కదా ఒత్తిడి చాలా ఎక్కువగా ఉండేది. ఎప్పుడూ చదువే. ఇండస్ట్రీకి వచ్చిన తర్వాత కూడా నేను ఎవరి ప్రేమలో పడలేదు. కెరీర్ పై మాత్రమే ఫోకస్ పెడుతూ వస్తున్నాను. ఇప్పుడిప్పుడే సెటిల్ అవుతున్నకాబట్టి ప్రేమ, పెళ్ళికి టైమ్ ఉంది. ప్రస్తుతానికి సినిమాలే నా లోకం" అంటూ ఫుల్ క్లారిటీ ఇచ్చేసింది.



# బిగ్‌బాస్ షోకు గుడ్‌బై చెప్పిన కన్నడ హీరో సుదీప్.

హాలీవుడ్ షో బిగ్ బ్రదర్‌కి మాతృకగా వచ్చిన బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్‌కి ఇండియా అంతటా ఫ్యాన్స్ ఉన్న సంగతి తెలిసిందే. తెలుగు, హిందీలోనే కాకుండా తమిళం, కన్నడలోను ఈ షో టాప్ రియాలిటీ షోలలో ఒకటిగా నిలిచింది. అయితే కన్నడ బిగ్ బాస్ షోకి సంబంధించి హోస్ట్‌గా చేస్తున్న స్టార్ హీరో కిచ్చా సుదీప్ కీలక నిర్ణయం తీసుకున్నాడు. ఈ షోకి తాను ఇకపై హోస్ట్‌గా చేయనని వెల్లడించాడు. ఈ సందర్భంగా ఎమోషనల్ పోస్ట్ పెట్టాడు. కన్నడలో బిగ్‌బాస్ షో స్టార్ట్ అయినప్పటి నుంచి హోస్ట్‌గా కిచ్చా సుదీప్ ఉన్నాడు. 2013లో ఈ షో స్టార్ట్ అవ్వగా.. ఇప్పటివరకు 11 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకుంది. ఇందులో 11 సీజన్‌లకు సుదీప్ హోస్ట్‌గా వ్యవహరించి ప్రేక్షకులను అలరించాడు. అయితే ఈ స్టార్ నటుడు తాజాగా కన్నడ బిగ్ బాస్‌కి దూరమవుతున్నట్లు ప్రకటించాడు. "గత 11 సీజన్ల నుంచి నేను ఇష్టంతో పాటు ఎంజాయ్ చేసిన కార్యక్రమం బిగ్‌బాస్. ఈ షోకి హోస్ట్‌గా చేసిన నాపై మీరు చూపించిన ప్రేమకి ధన్యవాదాలు. త్వరలో జరుగనున్న ఫినాలేతో బిగ్ బాస్‌తో నా ప్రయాణం ముగుస్తుంది. వ్యాఖ్యతగా నా శక్తి మేరకు మీ అందరినీ ఎంటర్‌టైన్ చేశానని ఆశిస్తున్నాను. ఇది మరపురాని ప్రయాణం, నాకు సాధ్యమైనంతవరకూ ఉన్నతంగా దీనిని కొనసాగించా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చిన కలర్స్ కన్నడ టీవీకి వారికి ధన్యవాదాలు. ప్రేమతో మీ కే" అంటూ రాసుకోచ్చాడు సుదీప్.